ఐ ఎన్ టి యు సి మాయమాటలు నమ్మొద్దు

ఎన్నికల కార్యాలయం ప్రారంభం

టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు

# టిఎన్టీయూసి గెలుపుతోనే ఐటిసి కార్మికులకు బంగారు భవిష్యత్తు




2లో


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి...





మంగళవారం 21, జనవరి 2025 8 పేజీలు



# అభివృద్ధిలో రాజకీయాలకు తావులేదు

## ఎమ్మెల్యే కూనంనేని

**కొత్తగూడెం అర్బన్ ,సూర్య (మేజర్ న్యూస్)** - కొత్తగూడెం పట్టణ సమగ్రాభివృద్ధికి, ప్రజలకు కనీస మౌలిక వసతుల కల్పనకు అవిశ్రాంతంగా కృషి చేస్తానని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీలోని పది వార్డుల్లో రూ.4.42కోట్ల డిఎంఎఫ్ నిధులతో చేపట్టనున్న 31 అభివృద్ధి పనులకు సోమవారం ఎమ్మెల్యే కూనంనేని శంకుస్థాపన చేశారు. శంకుస్థాపనల అనంతరం ఏర్పాటు చేసిన సభల్లో అయన మాట్లాడారు. పట్టణాభివృద్ధిలో ఎలాంటి రాజకీయాలకు తావులేదన్నారు. ఈ నెల 26న మున్సిపల్ పాలకవర్గం పాలనాకాలం ముగుస్తుండటంతో వారి సేవలకు గుర్తింపు తెచ్చేందుకు ముమ్మరంగా శంకుస్థాపన కార్యక్రమాలు చేపడుతున్నామని, వారం రోజుల వ్యవధిలోనే కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో రూ.8.37కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు.

2వ పేజీలో...

- పట్టణాభివృద్ధికి అవిశ్రాంతంగా కృషి చేస్తా
- వారం వ్యవధిలోనే రూ.8.37కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం
- నిధుల కేటాయింపులో రాజకీయాలకు తావివ్వను
- ప్రస్తుత పాలకవర్గానికి గుర్తింపు తెచ్చేందుకే ముమ్మరంగా శంకుస్థాపనలు
- శంకుస్థాపన సభల్లో కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- కొత్తగూడెం మున్సిపాలిటీలో రూ.4.42కోట్ల అభివృద్ధి పనులకు కూనంనేని శంకుస్థాపన



# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పథకాల లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ

అర్హులెవరు ఆందోళన పడవద్దు

సర్వే ప్రక్రియను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, జనవరి- 20 : అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టర్, స్థానిక 11వ డివిజన్ కవిరాజ్ నగర్, ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు గ్రామంలో కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలు కోసం సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న తీరును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంబిస్తున్న విధానాలను, సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు.

2లో...

# ప్రజల సమ్మతితో గ్రామసభలు

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం కలెక్టరేట్ ,సూర్య (మేజర్ న్యూస్ )**- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26 నుంచి అందించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఇండ్ల సంక్షేమ పథకాల అమలులో భాగంగా మంగళవారం నుండి 24 వరకు నిర్వహించు గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి జిల్లాలోని

2వ పేజీలో...

- ఈ సేవ కేంద్రాలలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలి
- గ్రామ సభలలో సంక్షేమ పథకాలు అర్హుల పూర్తి జాబితా ప్రదర్శించాలి
- చిట్టచివరి అర్హుల వరకు సంక్షేమ పథకాలు అందాలి
- సంక్షేమ పథకాల దరఖాస్తులు స్వీకరించడానికి ప్రత్యేకమైన కౌంటర్లు
- గ్రామసభలను విజయవంతంగా నిర్వహించాలి



- పివికే 7 ఉపరితల గనికి అనుమతులు ఎప్పుడు వస్తాయి ???
- నూతన బొగ్గు గనులు లేక సింగరేణి భవిష్యత్తు ప్రశ్నర్ధాకమే..!

# సింగరేణి సిగలోకి కొత్త బొగ్గు గనులు చేరేనా !!

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)** - ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిలో కొత్త బొగ్గు గనులు ఏర్పాటు చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపకపోవడంతో సంస్థ పరిస్థితి ప్రశ్నర్థాకంగా మారే ప్రమాదం ఉంది. సంస్థకు ప్రతి ఆర్థిక సంవత్సరం వస్తున్నా లాభాల్లో కార్మిక వర్గానికి లాభాల వాటాలు చెల్లిస్తున్నప్పటికీ అదే లాభాల నుండి అభివృద్ధి పనుల పేరుతో సంస్థ వ్యాపించి ఉన్న జిల్లాలోని ఎమ్మెల్యేలకు, ఎంపీ లకు కూడా నిధులు కేటాయించడాన్ని కార్మిక సంఘాల నాయకులు అభ్యంతరాలు తెలుపుతున్నారు.

2వ పేజీలో...

సూర్య www.suryaa.com
మంగళవారం 21, జనవరి 2025

# టిఎన్టీయూసి గెలుపుతోనే ఐటిసి కార్మికులకు బంగారు భవిష్యత్తు

**బూర్గంపాడు సూర్య ( మేజర్ న్యూస్) :** ఈనెల 31వ తేదీన ఐటీసీలో జరగనున్న గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో టిఎన్టీయుసి గెలుపుతోనే కార్మికులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని టిఎన్టియూసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని సారపాకలోని ఈస్ట్ గేట్ ఎదురుగా టిఎన్టియూసి ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఐటిసి టిఎన్డీయూసి అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పోటు రంగారా వు మాట్లాడుతూ 31 న జరిగే ఎన్నికల్లో టీఎన్టీయూసి ఓట్లు వేసి కార్మికుల ఉజ్వల భవిష్యత్తుకు శ్రీకారం చుట్టాలని ఆయన పేర్కొన్నారు. కా ర్మికులను మోసం చేసేందుకు తప్పుడు ప్రచారా లతో ఐఎన్టీయూసీ నాయకులు కార్మికుల ఇండ్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. గతంలో జరిగిన అనేక ఒప్పందాల్లో ఐఎన్టీయూసీ నాయకులు యాజమాన్యానికి తొత్తులుగా మారి కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారని ఆయన అన్నారు. మరొకసారి మోసం చేసేందుకు ఐఎన్టిఈసి అనేక ప్రలోభాల గురి చేసేందుకు ముందుకు వెళుతుందని, కార్మికు లందరూ ఈ విషయాన్ని గ్రహించి వారి ఎత్తులను చిత్తు చేయాలని ఆయన అన్నారు. టిఎన్టి యుసి, మిత్రపక్షాల గెలుపుతోనే కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత సాధ్యమవుతుందని ఆయన అన్నారు. 13 వేతన ఒప్పందంలో కార్మి కులకు అన్ని రకాలుగా న్యాయం చేసిన ఘనత టి.ఎన్.టి.యూ.సికి దక్కిందని ఆయన అన్నా రు. ఈ సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేశారు. ఈ సభలో టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరమాచినేని రత్నాకర్ మా ట్లాడుతూ ఐటీసీలో టిఎన్టియుసి తప్పకుండా విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. ఈ సభలో బూర్గంపాడు,రెడ్డిపాలెం మాజీ సర్పంచులు సిరిపురపు స్వప్న, భూక్యా శ్రావణి, టిఎ న్టియుసి రాష్ట్ర ప్రచార కార్యదర్శి గల్లా నాగభూషయ్య, పినపాక నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి వట్టం నారాయణ దొర, మహబూబాబాద్ పార్ల మెంటరీ తెలుగుదేశం పార్టీ నాయకులు కంభం పాటి సురేష్, కొడాలి శ్రీనివాస సన్, మిత్రపక్షాల ప్రధాన కార్యదర్శి గాదె రామకోటిరెడ్డి, టిఎన్టీ యూసి అనుబంధ ఏ/ బై 28 కాంట్రాక్ట్ అధ్యక్షులు అత్తే నరేంద్ర, టిడిపి బూర్గంపాడు మండలం అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వరరావు, కంచే టి వెంకటేశ్వరరావు, కాకర్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు






మొదటి పేజీ తరువాయి

తప్పిదాలకు తావు లేకుండా ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సర్వే లో తీసుకుంటున్న సమాచారం, వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటికి సంబంధించి దరఖాస్తుదారుల వివరాలు పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లకు ప్రత్యేక యాప్ ద్వారా పూర్తి పారదర్శకంగా సర్వే ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. మొదటి విడతగా ఇంటి స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయనున్నట్లు, విడతలుగా అర్హులైన ప్రతిఒక్కరికి స్థలం తో పాటు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. రైతు భరోసా కింద సాగుకు యోగ్యం కాని భూములను అత్యంత జాగ్రత్తగా గుర్తించాలని, అర్హుల ఎంపిక చాలా ముఖ్యమన్నారు. వివిధ శాఖల ద్వారా, గ్రామ పంచాయతీల ద్వారా ఇచ్చిన మైనింగ్ లీజులు, లే అవుట్ అనుమతులు, ఇటుకబట్టీల, మట్టి తోలకం, నాలా కన్వర్షన్ తదితర అనుమతుల క్రాస్ చెక్ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో వెళ్లి సేకరించిన ప్రతి విషయాన్ని స్పష్టంగా నమోదు చేయాలన్నారు. భూముల స్థితిని బట్టి రైతులకు ఇబ్బంది లేకుండా సాగుకు యోగ్యం కానీ భూముల వివరాలను అధికారులు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. సాగుకు యోగ్యం కాని భూములకు రైతు భరోసా వర్తించదని తెలిపారు. పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి నాలుగు పథకాలు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన అందరికి రేషన్ కార్డు అందజేయడం జరుగుతుందని తెలిపారు. జాబితాలో తమ పేరు లేదని, తమ వద్దకు సర్వే కు రాలేదని ఆందోళన వద్దని, ఇటువంటి వారు గ్రామ/వార్డు సభల్లో, ఎంపిడివో, తహశీల్దార్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాల్లో దరఖాస్తు చేయాలని ఆయన అన్నారు. ఇట్టి దరఖాస్తుల పరిశీలన చేసి, అర్హులకు లబ్ది చేకూర్చడం జరుగుతుందని అన్నారు. ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ కోరారు. గ్రామ సభల్లో సర్వే ప్రకారం లబ్ధిదారుల ప్రాథమిక జాబితా ప్రదర్శించడం జరుగుతుందని, అభ్యంతరాల స్వీకరణ, మిస్ అయిన వారి నుండి దరఖాస్తుల స్వీకరణ చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, వార్డ్ ఆఫీసర్ అర్చన, అధికారులు, ఉన్నారు.

# ప్రజల సమ్మతితో గ్రామసభలు

మొదటి పేజీ తరువాయి



ఆర్డీవోలు, తాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, పంచాయతీ సెక్రటరీలు సంబంధిత అధికారులతో గ్రామ సభల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి, గ్రామసభల నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, చేపట్టవలసిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేటి నుండి నిర్వహించు గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామసభల నిర్వహణ ఏ వార్డులో ఏ రోజు గ్రామ సభ నిర్వహించేది ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలన్నారు. గ్రామసభల నిర్వహణకు టెంట్లు, మైక్ సెట్ లు, త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజాభిప్రాయం మేరకు ప్రజల సమ్మతితో గ్రామసభలు నిర్వహించాలన్నారు. గ్రామసభలు నిర్వహించు గ్రామపంచాయతీ సెక్రటరీలకు తగిన అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సభలలో సంక్షేమ పథకాల పట్ల ప్రజల సందేహాలను అధికారులు నివృత్తి చేయాలన్నారు. సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. సంక్షేమ పథకాల అర్హుల పూర్తి జాబితాను గ్రామ సభలలో ప్రదర్శించాలని అన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న రేషన్ కార్డ్ దరఖాస్తులు , ఇంటింటి కుటుంబ సర్వే ఆధారంగా రేషన్ కార్డు లేని వారికి ప్రభుత్వమే కొత్త రేషన్ కార్డు మంజూరు చేయుటకు గాను విడుదల చేసిన అర్హుల జాబితాను గ్రామ సభలలో ప్రదర్శించాలన్నారు. అర్హులైన అందరికీ రేషన్ కార్డు అందుతుందని, జాబితాలో పేరు రాని అర్హుల వద్దనుండి దరఖాస్తులను తీసుకునేందుకు వీలుగా గ్రామసభలలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ సేవ కేంద్రాలలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న జాబితా , మార్పులు చేర్పులు కోసం దరఖాస్తు చేసుకున్న జాబితాను కూడా గ్రామ సభలలో ప్రదర్శించాలన్నారు. సంక్షేమ పథకాల అమలు అనేది నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ తెలిపారు. గ్రామ సభలలో నాలుగు సంక్షేమ పథకాలకు వచ్చినటువంటి దరఖాస్తుల వివరాలను, గ్రామసభ తీర్మానాలను నిర్దేశిత పట్టిక ద్వారా నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పౌరసరఫరాల అధికారి రుక్మిణి, పిడి హౌసింగ్ శంకర్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, ఏవో రమాదేవి మరియు వ్యవసాయ శాఖ ఏ డి లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో రాజకీయాలకు తావులేదు : ఎమ్మెల్యే కూనంనేని

మొదటి పేజీ తరువాయి



అంతర్గత రోడ్లు, డ్రైన్లు, వార్డు ప్రధాన రహదారులు, కమ్యూనిటీ హాళ్లు, అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు, ఎంపవర్మెంట్ సెంటర్లు, కమ్యూనిటీ హాళ్లు నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పట్టణంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిస్కారం చూపేందుకు, ప్రధాన రహదారిలో పార్కింగ్ స్థలాల, సెంట్రల్ లైటింగ్, సిసి కెమెరాల ఏర్పాటపై చర్యలు చేపట్టామని, త్వరలో నగరంగా ఆవిష్కరించబడుతున్న కొత్తగూడెంను అభివృద్ధి, సౌకర్యాల కల్పనలో ప్రధాన నగరాల సరసన చేరుస్తామన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతగా చేపట్టేందుకు అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, ఎలాంటి అవినీతి జరిగిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, తహసీల్దార్ పుల్లయ్య, మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి, డీఈ రవికుమార్, కౌన్సిలర్లు బోయిన విజయకుమార్, అనిల్, పరమేష్ యాదవ్, లక్ష్మణ్, నేరెళ్ల సమైక్య, కోలాపూరి ధర్మరాజు, కె సుజాత, భీమా శ్రీవల్లి, బండి నర్సింహారావు, దుర్గ, భూక్యా శ్రీనివాస్, సలిగంటి శ్రీనివాస్, జి వీరాస్వామి, కందుల భాస్కర్, మునిగడప వెంకటేశ్వర్ రావు, పిడుగు శ్రీనివాస్, ముడెత్తుల శ్రీనివాస్, విజయ్, పద్మ, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, యూసుఫ్, ఫహీమ్, సుధాకర్, జహీర్, వుల్లోజు వెంకట్, పాటి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సిగలోకి కొత్త బొగ్గు గనులు చేరేనా !!

మొదటి పేజీ తరువాయి



కొట్లాడి సాధించుకున్న తెలంగాణాలో పెద్ద పరిశ్రమగా ఉన్న సింగరేణి సాంఢ్స్ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కూడా దృష్టి కేంద్రీకరించడం లేదన్న విమర్శలు కూడా ఉన్నాయి. సింగరేణి పరిధిలో నూతనంగా 7 ఉపరితల బొగ్గు గనులు వస్తున్నాయంటూ సంస్థ సి అండ్ ఎండీ పలు సందర్భాల్లో ప్రకటనలు చేస్తున్నరే తప్ప ఆచరణలో మాత్రం శున్యమనే చెప్పవచ్చు. నూతన బొగ్గు గనులు వస్తున్నాయని యాజమాన్యం ప్రకటించగానే కార్మిక వర్గం సింగరేణి ప్రాంతంలోని ప్రజలు అన్నదాన్ని వ్యక్తం చేస్తున్నారు. కానీ గత 7 ఏండ్లుగా నూతన బొగ్గు గనులకు అతి గతి లేకుండా పోంతుందన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. సింగరేణి సంస్థ అనగానే రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయా వనరుగా మారిందన్న వ్యాఖ్యలు కూడా వినిపిస్తున్నాయి.

### పివికే 7 ఉపరితల గనికి అనుమతులు ఎప్పుడు వస్తాయి ???

సింగరేణి సంస్థకు తలమానికంగా ఉన్న కొత్తగూడెం ఏరియాలో పివికే 7 ఉపరితల భూగర్భ గనిలో బొగ్గు నిల్వలు లేకపోవడం, జీకే ఓపెన్ కాస్ట్ బొగ్గు గనుల్లో కూడా బొగ్గు నిలువలు లేకపోవడంతో అక్కడ పని చేస్తున్న కార్మిక వర్గాన్ని బదిలీల పై వివిధ ప్రాంతాలకు పంపుతున్నారు.ఈ నేపథ్యంలో బూర్గు నిలువలు లేని జీకే ఓసీ ను అనుసంధానం చేస్తూ పివికే 7 గనిని ఉపరితల బొగ్గు గనిగా ఏర్పాటు చేసేందుకు సింగరేణి యాజమాన్యం నివేదికలు తయారు చేయడం జరిగింది. సదరు నివేదికలను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అనుమతుల కోసం కేంద్రంలోని బొగ్గు మంత్రిత్వ శాఖకు పంపించడం జరిగింది. అయితే ఉపరితల బొగ్గు గని ఏర్పాటుకు సంభందించి కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న పర్యావరణ శాఖ నుండి ఎప్పుడు అనుమతులు వస్తాయోనన్న సందిగ్ధం అధికారుల్లో, కార్మికుల్లో నెలకొంది. ఒరిస్సాలోని ఉపరితల బొగ్గు గనికి అనుమతులు ఇప్పించి ఆ ప్రాంత అభివృద్ధి తో పాటు సింగరేణికి పేరు ప్రతిష్టలు తీసుకు వచ్చిన కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి జోక్యం చేసుకొని పీవీ కే 7 ఉపరితల బొగ్గు గని ఏర్పాటుకు అనుమతులు ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని కార్మిక వర్గాలు కోరుతున్నాయి.

# రాష్ట్రస్థాయి జెన్కో హాకీ, బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌కు సిద్ధమైన విద్యుత్ కళాభారతి ప్రాంగణం



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)** – ఇంటర్ ప్రాజెక్ట్స్ హాకీ మరియు బాస్కెట్బాల్ క్రీడలకు విద్యుత్ కళాభారతి మైదానాన్ని క్రీడాకారులకు ఆడుకోవడానికి సివిల్ మరియు జెన్కో అధికారులు సర్వం సిద్ధం చేసారు.ఈ కార్యక్రమంలో సివిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ మోక్ష వీరు, డిప్యూటీ స్పోర్ట్స్ హైదరాబాద్ లోహిత ఆనంద్, స్పోర్ట్స్ సెక్రెటరీ వీరస్వామి, సివిల్ అధికారులు వెంకటేశ్వరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ముత్తయ్య, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ మౌనిక, అసిస్టెంట్ ఇంజనీర్ సివిల్ బాబురావు, కాంట్రాక్టర్, అన్ని విభాగాల వాలంటీర్ సభ్యులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# శానిటేషన్ కార్మికుల వేతనాలు విడుదల చేయాలి

### సిఐటియు పట్టణ కన్వీనర్ ఎం బి,నర్సారెడ్డి

### సిఐటియు ఆధ్వర్యంలో ఐటీడీఏ పీవో రాహుల్‌కు వినతి పత్రంఅందజేత



**భద్రాచలంసూర్య (మేజర్ న్యూస్)-** భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్వే,పే షెంట్ కేర్ సెక్యూరిటీ ఇతర విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు సుమారు 100 మంది కార్మికుల కు గత ఐదు నెలలు గా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కార్మికుల వేతనాలు వెంటనే విడుదల చేయాలని సోమవారం ఐటిడిఏ ప్రజా దర్బార్ లో పీవో రాహుల్ కి సిఐటియు జిల్లా కన్వీనర్ధ్వ బల నర్సారెడ్డి ఆ ద్వర్యంలో వినతి పత్రం అందించారు. ,అనంతరం,ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ ఏరియా హాస్పిటల్ కార్మికులు ఎన్నో ఇబ్బందులు పడుతూ అనేకమార్లు సూపర్నెంట్ మరియు డి సి హెచ్ ,పిఓ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త సంవత్సరం రోజున అలాగే సంక్రాంతి పండగ సందర్భంగా కూడా వేతనాలు లేక కనీసం పిల్లలకు బట్టలు కొనుక్కొని పండగ జరుపుకునే పరిస్థితి లేకపోయినదని అన్నారు. కార్మికులు పండగ పూట కూడా పస్తులు ఉండాల్సిన పరిస్థితి కాంట్రాక్టర్ కల్పించారని ఆరోపించారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గొప్పలు చెబుతూ అన్ని సమస్యలకు మేము పరిష్కారం చేస్తామని అందరి బకాయిలకు మేము డబ్బులు చెల్లిస్తామని బూటకపు వాగ్దానాలు చేస్తూ కార్మికులను మోసం చేస్తుందని ఆరోపించారు. ఈ ప్రభుత్వం ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని కార్మికుల వేతనాలు . ఇతర సమస్యలను పరిష్కరించాలని లేనియెడల భవిష్యత్తులో జరిగే పరిణామాలకి ప్రభుత్వం మరియు అధికారుల బాధ్యత వహించాలని హెచ్చరించారు. కార్మికుల వినతి పత్రాన్ని స్వీకరించిన ఐటిడిఏ పిఓ బి రాహుల్ మాట్లాడుతూ కార్మికుల వేతనాల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న ప్రస్తుత కాంట్రాక్టు ఏజెన్సీని రద్దుచేసి త్వరలోనే కొత్త వారిని కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమస్య పరిష్కారం కాకపోతే దీర్ఘకాలిక సమ్మె చేపడతామని నర్సారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగరాజు హాస్పిటల్ యూనియన్ కార్మికులు రమ ,వెంకటరమణ, కుమారి, సరిత, మెహబూబ్, రమణ, కుమారి లు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఎలక్ట్రీషన్ తప్పనిసరిగా ప్రమాద బీమా కట్టుకోవాలి

### రాష్ట్ర ప్రభుత్వం ప్రమాద బీమా 10 లక్షలకు పెంచాలి

### ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా తమ వృత్తిని కొనసాగించాలి



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-** ప్రైవేట్ ఎలక్ట్రీషన్ లో పనిచేస్తున్న వారందరూ తమ కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు ప్రమాద భీమా (ఇన్సూరెన్స్) ను కట్టుకోని కుటుంబానికి భరోసా కల్పించాలని ప్రైవేట్ ఎలక్ట్రీషన్ సంఘం మండల అధ్యక్షుడు షేక్ ఆసిఫ్ అన్నారు. సోమవారం చంద్రుగొండ మండల కేంద్రంలో ప్రైవేట్ ఎలక్ట్రీషన్స్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇటీవల సంఘం రిజిస్ట్రేషన్ కు దరఖాస్తు చేసుకోగా లేబర్ ఆఫీసర్ ప్రైవేట్ ఎలక్ట్రీషన్ సంఘాన్ని రిజిస్ట్రేషన్ చేసి రిజిస్ట్రేషన్ నెంబర్ బి/307/2025 కేటాయించారు. సంఘం నూతనంగా రిజిస్ట్రేషన్ ఆయన సందర్భంగా సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా షేక్ ఆసిఫ్, ఉపాధ్యక్షుడిగా దిబ్బెందుల బాబురావు, జనరల్ సెక్రెటరీగా మన్నెం వీరేంద్ర ప్రసాద్, జాయింట్ సెక్రెటరీగా షేక్ హైమత్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా షేక్ ఆబిద్, ట్రెజరర్ గా షేక్ నజీర్, జాయింట్ ట్రెజరర్ గా షేక్ హాబీబ్, కోర్ కమిటీ మెంబెర్ గా షేక్ షావలి, గౌరవ సలహాదారుడిగా పిట్టల రామ్, లక్ష్మణ్, కాకాటి లక్ష్మణ్, శ్రీను, భదావత్ రమేష్, చారి లను సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎలక్ట్రీషన్ వర్క్ అంటే ప్రమాదంతో కూడుకున్న పని అని. ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు పాటిస్తూ తమ వృత్తి ధర్మాన్ని కొనసాగించాలన్నారు అలాగే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ నమోదు చేసుకోవాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రమాద బీమా రూ 10 లక్షల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దడమే నా ప్రథమ కర్తవ్యం







### జిల్లా సీనియర్ ప్రిన్సిపాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షునిగా ఎన్నికైన వై చిన్నప్పయ్య

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** కళాశాల ప్రిన్సిపల్‌గా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్ది ప్రయోజకులను చేయడమే తన ప్రథమ కర్తవ్యమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీనియర్ ప్రిన్సిపల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చిన్నప్పయ్య అన్నారు. ఆదివారం హైదరాబాద్ నగరం ఖైరతాబాద్ లో జరిగిన తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతకుముందు జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీనియర్ ప్రిన్సిపల్ అసోసియేషన్ కు చిన్నప్పయ్య వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైనారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం ఆయనను ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీత ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య మాట్లాడుతూ నా జీవితంలో నేను ఏ పదవిలో ఉన్న విద్యార్థుల అభివృద్దే నా ప్రథమ కర్తవ్యం అని వైస్ ప్రెసిడెంట్ గా ఈ పదవి ద్వారా కళాశాల అభివృద్ధికి, మరిన్ని అవకాశాలను, వసతులను తీసుకరావడని ప్రయత్నం చేస్తానని ఆత్మీయ సన్మానం ఏర్పాటు చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు . కళాశాల పురోగతికి ప్రతి ఒక్క అధ్యాపకుడు కూడా అంకితభావంతో సమిష్టి కృషితో కలిసి పని చేయాలని ఆకాంక్షను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి. ప్రభాకర్ రావు, డాక్టర్ బి శ్రీదేవి, డాక్టర్ బి నాగేశ్వరరావు, పి వెంకటేశ్వర్లు, డాక్టర్ రాకేష్ శ్రీరామ, డాక్టర్ ఎం వెంకటేశ్వరావు, బి సరిత ఎస్ ఈశ్వర్, డాక్టర్ ఎం రాజు,డి వెంకటేశ్వర్లు, టి శ్రీకాంత్, టి యువకుమార్,పి లక్ష్మణరావు, వై సుజాత . విద్యార్థులు పాల్గొన్నారు.

# పరివర్తన యశోద ఫౌండేషన్ మొదటి వార్షికోత్సవ వేడుకలు

### ముఖ్య అతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు...



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) :** పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి మొదటి వార్షికోత్సవంవేడుకలు స్థానిక ఆ సంస్థ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు..పరివర్తన యశోద ఫౌండేషన్ అధ్యక్షులు కొమ్మూరి వెంకటేశ్వర్లు పుట్టినరోజు సందర్భంగా సోమవారం జరిగిన వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు చేతుల మీదుగా వికలాంగులకు, వృద్ధులకు బియ్యం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి వికలాంగులకు పేదలకు చేస్తున్న సేవా అభినందనీయమని, పేదల కోసం సేవాసమితి చేస్తున్న సేవలు కష్టంతో కూడుకున్నవని, కష్టాన్ని కూడా సంతోషంగాబావించి తమకున్న దాంట్లో కష్టాల్లో ఉన్న పేదలకు కొంత సహాయం చేయడం ఎంతో అభినందనీయమని ఎమ్మెల్యే కొనియాడారు.. సేవా సమితి చేస్తున్నటువంటి ప్రతి కార్యక్రమానికి ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రమాకాంత్ వెంకట్ రెడ్డి జిందా రాజీవ్ శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసరావు ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు అలవాల రాజా పెరియార్, జిల్లా సీనియర్ నాయకులు కొప్పుల తిరుపతి మాదిగ,పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ హరగోపాల్,గడ్డం లక్ష్మణ్‌లను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం

### సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు





**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** నాగర్ కర్నూల్ జిల్లా మైలారం గ్రామంలో గుట్టలు ధ్వంసం చేయడానికి వ్యతిరేకంగా గ్రామస్తులు చేపట్టిన రిలేనిరహార దీక్షలకు వ్యతిరేకంగా ప్రభుత్వం అమలుచేస్తున్న నిర్బంధంలో భాగంగా దీక్ష ప్రారంభానికి వెళుతున్న ప్రొఫెసర్ హరగోపాల్,గడ్డం లక్ష్మణ్ లను వెల్దండ పోలీసులు అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు అన్నారు. అక్రమ అరెస్టులను ఖండిస్తూ సోమవారం ఇల్లెందు న్యూడెమోక్రసీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గుట్టలవిధ్వంసంతో మైలారం గ్రామ ప్రజలు జీవించేహక్కు ప్రమాదంలో పడుతుందని,శాస్త్రవేత్తలు చెబుతున్న కానీ ప్రభుత్వం పెడచెవిన పెడుతోందని విమర్శించారు. మైనింగ్ కి సంభందించి ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా మైనింగ్ చేయడానికి వీలు లేదు అని చట్టాలు చెబుతున్నప్పటికీ ప్రభుత్వం విధ్వంసానికి పాల్పడుతుందన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన అప్రజా స్వామిక విధానాలనే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు. తక్షణమే అరెస్ట్ చేసిన వారిని భేషరతుగా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు,మండల కార్యదర్శి పొడుగు నరసింహారావు,ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొక్కు సారంగపాణి, జె. సీతారామయ్య, పివైఎల్ జిల్లా అధ్యక్షులు చింతా నరసింహారావు, నాయకులు అటికం శేఖర్, పూనెం కోటయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా పోడు నరికితే కఠిన చర్యలు తీసుకుంటాం

### ఫారెస్ట్ డివిజన్ అధికారి కోటేశ్వరరావు

### చంద్రుగొండలో కందకం పనులను ప్రారంభించిన అధికారులు





**చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్)-** చంద్రుగొండ ఫారెస్ట్ రేంజ్ పోకలగూడెం బీట్ పరిధిలో ఉన్న అటమీ భూముల్లో అటవీశాఖ అధికారులు సోమవారం కందకం (ట్రంచ్) తీస్తుండగా పోడు సాగుదారులు వచ్చి అధికారులతో వాగ్వివాదానికి దిగారు. ప్రభుత్వం తమకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు జారీ చేసిందని. ఆ భూముల్లో అడవి శాఖ అధికారులు కందకం తీస్తున్నారని అధికారులపై వివాదానికి దిగారు. ఎవరి భూముల్లోకి తాము రావట్లేదని. తమ అటవీశాఖ భూములను రక్షించుకునేందుకు కందకం తీస్తున్నామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫారెస్ట్ డివిజన్ అధికారి (ఎఫ్డిఓ) కోటేశ్వరరావు చెప్పారు. అడవులను రక్షించేందుకు తాము తీసుకున్న నిర్ణయాలను కాదనటం సరికాదన్నారు. అలాగే అనుమతి లేకుండా అడవుల్లోకి ప్రవేశించరాదన్నారు. అక్రమంగా కొత్తగా పోడు నరికితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కొద్దిసేపు చంద్రుగొండ రేంజర్ ఎల్లయ్య కు పోడు సాగుదారుల మధ్య వివాదం జరిగింది. ఎఫ్డిఓ కోటేశ్వరరావు పోడు సాగుదారులకు అవగాహన కల్పించి వారిని పంపించారు. అనంతరం కందకం పనులను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో చంద్రుగొండ రేంజర్ సిహెచ్ ఎల్లయ్య, జూలూరుపాడు రేంజర్ ప్రసాదరావు, కొత్తగూడెం రేంజర్ శ్రీనివాసరావు, స్థానిక ఎస్సై శివరామకృష్ణ, రామవరం రేంజ్ సిబ్బందితో పాటు పలు రేంజ్ పరిధిలో ఉన్న సిబ్బంది పోలీసులు, హాజరయ్యారు.

# కోయగూడెం ఓపెన్ కాస్ట్‌లో డ్రైవర్లకు అవగాహన



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో డ్రైవర్లకు పలు అంశాలపై బోడు ఎస్ఐ .శ్రీకాంత్ సోమవారం అవగాహన కల్పించారు. టిప్పర్, లారీ డ్రైవర్ లందరికీ వెహికల్ ఓవర్ లోడింగ్, ఓవర్ స్పీడింగ్ , డ్రంక్ అండ్ డ్రైవ్ , ట్రాఫిక్ రూల్స్ , రోడ్డు భద్రత కు సంబంధించిన వంటి విషయాలపై డ్రైవర్ లందరికీ అవగాహన చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

# బొజ్జాయిగూడెంలో పోలీసుల కార్టన్ సెర్చ్

### 65 ద్విచక్ర వాహనాలు, ఆరు ఆటోలు సీజ్





**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు సూపరిండెంట్ ఆదేశానుసారం ఇల్లందు డిఎస్పి చంద్రభాను సీఐ బత్తుల సత్యనారాయణ ల ఆధ్వర్యంలో మండల పరిధిలోని బొజ్జాయిగూడెం గ్రామంలో కార్టన్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన కాగితాలు లేని 65 ద్విచక్ర వాహనాలను ఆరు ఆటోలను సీజ్ చేసి ప్రభుత్వ నిబంధన ప్రకారం జరిమానా విధించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ చంద్రబాబు సీఐ బత్తుల సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరించినట్లయితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని అదేవిధంగా యువత గంజాయి పదార్థాలకు బానిస కాకూడదని సూచించారు. అదేవిధంగా సైబర్ నేరాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎస్సై సందీప్,నాగుల మీద సిబ్బంది పాల్గొన్నారు.

# బొగ్గు టిప్పర్ డ్రైవర్లకు లాభాల్లో వాటా ఇవ్వాలి




**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణిలో పనిచేస్తున్న లారీ డ్రైవర్లకు సింగరేణికి వచ్చిన లాభాలలో డ్రైవర్లకు వాటా ఇవ్వాలని న్యూ డెమోక్రసీ నాయకులు సింగరేణి సంస్థను సోమవారం డిమాండ్ చేశారు.టేకులపల్లి ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్, టి యుసిఐ జిల్లా ప్రథమ మహాసభ టేకులపల్లి సెంటర్లో జరుపుల .సుందర్ అధ్యక్షతన నిర్వహించినట్లు తెలిపారు. ఈ మహాసభలో ప్రారంభో ఉపన్యాసం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం మాట్లాడుతూ దేశంలో పనిచేస్తున్నటువంటి ఆటో, మోటార్ జీప్, క్యాబ్ టాక్సీ మ్యాజిక్ తదితర రంగాల డ్రైవర్లు దుర్భరమైన జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు గద్దెనెక్కేముందు అనేక వాగ్దానాలు చేస్తున్నారన్నారు. మోటార్ సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డ్రైవర్లు తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. డ్రైవర్ల పోరాటాలకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అండగా ఉంటుందని అన్నారు. టియుసిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి మాట్లాడుతూ ఆటో మోటార్ రంగాలు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వల్ల ,ఆటో ,క్యాబ్, జీబ్ మోటర్ తదితర రంగాలు, ప్యాసింజర్ ఎక్కక డ్రైవర్ల కుటుంబాలు పస్తులు ఉంటున్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి హామీ ప్రకారం డ్రైవర్లకు ప్రకటించిన రూ 12వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సభ ప్రారంభానికి ముందు యూనియన్ జెండాను పాయం వెంకన్న ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా ఆఫీస్ బేరర్స్, గోనెల రమేష్, గోపాలరావు, పి సతీష్,జిల్లా నాయకులు చంద్రశేఖర్ వేల్పుల రమేష్, పిల్లి రాజేష్ ,దనసరి రాజేష్, టేకులపల్లి బ్రాంచ్ కార్యదర్శి గుగులోత్ మదర్ ,సీనియర్ డ్రైవర్ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# నిందితునికి రెండేళ్ల జైలు శిక్ష




**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** నిందితునికి రెండు సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ సోమవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా... 2017 ఏప్రిల్ ఒకటిన బందగిరి నగర్ చెందిన పూణేం పాపారావు తన కుమారుడు, అతని స్నేహితుడు లోడిగె బుచ్చి రాములు వెంకటాపురంలో పెళ్లి ఉన్నదని ఇద్దరు మోటార్ సైకిల్ పై వెళుతుండగా కరకగూడెం మండలం మద్దెలగూడెం రేగళ్ల మధ్యలో గ్రామాల మధ్య మోటార్ సైకిల్ నుండి పడ్డారనుకొని తన కుమారుడు సురేష్ కు బలమైన గాయంలై అక్కడికక్కడే మరణించాడని బండి నడుపుతున్న లోగిడి బుచ్చిరాములకు బలమైన దెబ్బలు తగిలినవని ట్రాక్టర్ పై వెళ్తున్న వాళ్ళు 108 వాహనం నాకు ఫోన్ చేయగా భద్రాచలం హాస్పిటల్ లో జాయిన్ చేశారని, తన కుమారుడు సురేష్ మరణ%శీ% అనుమానం ఉన్నదని 2017 ఏప్రిల్ 2న కరకగూడెం పి. ఎస్. అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ ఈ. రాజ్ కుమార్ కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని, దర్యాప్తులో భాగంగా అదే గ్రామం బందగిరి నగర్ కు చెందిన నూపురామ,నూప సతీష్ లు గాయపరిచగా పూనం సురేష్ చనిపోయాడని కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్ట్ లో 11 మంది సాక్షులను విచారించారు. కేసు విచారణలో మొదటి నిందితుడు నూప రామ్ చనిపోయాడని అతనిపై కేసును కొట్టివేశారు. మృతుడి పీక పిసికి చనిపోయాడని పోస్టుమార్టం లో ఉన్నప్పటికిని ఈ నిందితునిపై హత్యా నేరం రుజువు కానందున, ఈ నిందితుడు గాయాలు కలుగజేసిన నేరము రుజువు అయినందున అతనికి ,రెండు సంవత్సరముల కారాగారా శిక్ష, రూ 500ల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. వి. డి .లక్ష్మి ప్రాసిక్యూషన్ నిర్వహించగా, జిల్లా కోర్టు నోడల్ ఆఫీసర్ జి. ప్రవీణ్, లైజాన్ ఆఫీసర్ ఎన్.వీరబాబు, కోర్టు పిసి. ( కోర్టు డ్యూటీ ఆఫీసర్ ) మాలోత్ ఈశ్వర్ లు సహకరించారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి






### హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి

### 35 వ వార్డు కౌన్సిలర్ బండారి రుక్మెందర్

**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్న్యూస్)-** భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని 35 వ వార్డు కౌన్సిలర్ బండారి రుక్మెందర్ అన్నారు.రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని కొత్తగూడెం కూలీ లైన్ గవర్నమెంట్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. కాబట్టి వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని,కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్థదాయకమని,మద్యం తాగి వాహనం నడపవద్దని చెప్పారు.ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు. ఈ విషయాలను ప్రతి వాహనదారులు గమనించాలని బండారి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రఘు,అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ మునిగ సుజాత,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్,హరిబాబు, లాలు, రామారావ్, దేవీలాల్, ఊహ, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం తక్షణమే కార్మికుల పెండింగ్ బిల్లులను చెల్లించాలి

### ఏఐటీయూసీ మండల కార్యదర్శి చాంద్ పాషా డిమాండ్

### ఎంఈఓ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా






**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** మండల విద్యాశాఖ కార్యాలయం ఎదుట సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా నిర్వహించారు.మండల ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకానికి సంబంధించిన పెండింగ్ లో ఉన్న బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ఏఐటీయూసీ మండల కార్యదర్శి షేక్ చాంద్ పాషా మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనంలొ విద్యార్థులకు అందించే కోడిగుడ్డు ఒక్కటికి ప్రభుత్వం రూ 5 లు మాత్రమే చెల్లిస్తుందని, కార్మికులు రూ 8లకు గుడ్లను కొనుగోలు చేసి వంట ఏజెన్సీ నిర్వహిస్తున్నారని తెలిపారు. పాఠశాలల్లో వంట నిర్వహిస్తున్న మధ్యాహ్నం భోజన కార్మికులకు గుడ్లకు సంబందించిన బిల్లులు సకాలంలో అందక అప్పులతో ఏజెన్సీలు నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రతి విద్యార్థికి మెనూ చార్జీలు రూ 25 లు చెల్లించాలని, మధ్యాహ్న భోజన కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని నెలకు కనీస వేతనం రూ 10 వేలు ఇవ్వాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, మధ్యాహ్నం భోజన కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం కార్యాలయంలొ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ లక్ష్మి, గడల మంగమ్మ, సత్యవతి, రజిని, పద్మ, సుశీల, రాణి, సుభద్ర, నిర్మల, లలిత తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లిలో బిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం





**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** కాంగ్రెస్ చేస్తున్న పనులన్ని చూస్తున్నమని తాము పింక్ బుక్ రాసుకుంటున్నామని, అన్ని తిరిగి చెల్లిస్తామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతరావు, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అన్నారు. టేకులపల్లి మండలంలోని వెంకట్యాతండా సమీపంలో సోమవారం బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశాన్ని టేకులపల్లి మండల అధ్యక్షుడు బొమ్మెర వరప్రసాద్, బేతంపూడి సొసైటి డైరెక్టర్ జిల్లా బీఆర్ఎస్ నాయకులు లక్కినేని సురేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయిందని, రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు ఓట్లకోసం వస్తే ప్రజలందరూ నిలదీయాలని అన్నారు. సులానగర్లో చేరికలు ఒక బూటకమని, నాలుగురిని నేర్చుకోని కుటుంబాలు జాయినైన్లు ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. ఇల్లందు నియోజకవర్గంతో ఇప్పటి వరకు చేస్తున్న అభివృద్ధి పనులన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో పెట్టినవేనని, ఇల్లందు సమస్యలపై అసెంబ్లీ మాట్లాడలేదని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ అన్నారు. తక్కువ కాలంలోనే ఇంత వ్యతిరేకత వచ్చిన ఎకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని దుయ్యాబట్టారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలన్ని తూపాకి రాముడి మాటల్ల ఉన్నాయని అన్నారు. రానున్న ఏ ఎన్నికలైన గెలిచేది బీఆర్ఎస్ పార్టీనే అని అన్నారు. కార్యకర్తలను బెదిరిస్తే ఉరుకోమని, సోషల్ మీడియాలో పోస్టో పెడితే ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలీస్ స్టేషన్లో ఉంచుతున్నారని ఇలాంటివి చేస్తే ఇరమిదట ఉరుకోమని అన్నారు. మోనపూరిత హామీలు ఇచ్చి ప్రభుత్వంలోనికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్రెడ్డిపై ఎన్ని కేసులు పెట్టాలని అన్నారు. తులం బంగారం, రైతుబందు, రుణమాఫీ ఇలా అనేక హామీలను ఇచ్చి ఇప్పటివరకు ఒక స్త్రీ కూడా పూర్తిస్థాయిలో నేరవేర్చలేదని పేర్కొన్నారు. ఇల్లందు అనేక అభివృద్ధి పనులన్ని చేసింది బీఆర్ఎస్నే అని, కాంగ్రెస్ ప్రభుత్వంలో కొత్తగా ఈ నాయకులు చేసిందేమి లేదని అన్నారు. నియోజకవర్గ అభవృద్ధి కోసం నిధులు, నిరుదోగ్యులకు ఉపాధిని తీసుకోనికండి అని ప్రశ్నించారు. ఇల్లందు నియోజకవర్గంలో రానున్న 138 పంచాయతీల్లో, టేకులపల్లి 36 పంచాయతీల్లో గులాబీ జెండా ఎగురుతుందని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు వస్తే ఎక్కడిక్కడ నిలదీయాలని అన్నారు. సమవేశానికి ప్రజలు వస్తుంటే కాంగ్రెస్ నాయకులు రానివ్వకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. రేవు అర్హులకు పథరాల్లో ఎవరికైనా రాకుంటే ప్రజలు తిరగబడాలని అన్నారు. ఇప్పటికే రేషన్కార్డ్ పెరిటా మళ్లి గ్రామసభలు అని మోసపూరిత హామీలను ఇస్తున్నారని పేలో స్తున్నారు. సమావేశంలో పెద్దఎత్తున్న హాజరైన కార్యకర్తలు, ప్రజలకు బీఆర్ఎస్పై ఎంత నమ్మకం ఉందో తెస్తుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ దిండిగాల రాజ ఉందర్, టేకులపల్లి మండల బేతంపూడి సొసైటి అధ్యక్షుడు లక్కినేని సురేందర్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షకార్యదర్శులు బొమ్మెర వరప్రసాద్, బోడ బాలు, బీఆర్ఎస్ నాయకులు చీమల సత్యనారాయణ, బానోత్ రామా, లాలునాయక్, బాలకృష్ణ, అప్పారావు, తేజవత్ రవి, జేబ్బ విజయలక్ష్మి, రేణుక, బాలాజీ, మూడ్ బాలు, ఇల్లందు నియోజకర్గ నాయకులు అచ్చయ్య, గణేష్, మండలనాయకులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 21 జనవరి 2025

# రెండో రోజు కొనసాగుతున్న పోలీస్ క్రీడ పోటీలు







**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో రెండవ రోజు పోలీస్ క్రీడలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. పోలీస్ శిక్షణ కేంద్రంలో జరుగుతున్న క్రికెట్ పోటీలు సబ్ డివిజన్ల మధ్య రసవత్తరంగా కొనసాగుతున్నాయి. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శనతో ఐదు వికెట్లు పడగొట్టారు. బ్యాటింగ్ లో రాణించి అల్ రౌండర్ ప్రతిభను కనబరిచారు. సోమవారం జరిగిన అథ్లెటిక్స్ పోటీలలో మొదటి, ద్వితీయ తృతీయ విజేతలుగా నిలిచినవారు.

**-షార్ట్ పుట్ పురుషులు** ప్రథమ స్థానం ఎస్.కే మజీద్ పాషా పి.సి (కల్లూరు)ద్వితీయ స్థానం ఎస్.కే.ఉదాండు పి.సి(ఏ.ఆర్), తృతీయ స్థానం ఏ .వేంకటేశ్వర్లు పి.సి ( వైరా )

**-షార్ట్ పుట్ మహిళలు**
ప్రథమ స్థానం ఎం.మౌనిక,ద్వితీయ స్థానం ఆర్.ఎస్. ఐ. వి.శ్రావణి ఏ.ఆర్. ఉమెన్ పోలీస్ కానిస్టేబుల్,తృతీయ స్థానం ఎన్.స్వప్న ఉమెన్ హోం గార్డ్.

**డిస్కస్ త్రో మహిళలు**
ప్రథమ స్థానం బి లక్ష్మి కుమార్ ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ వైరా,ద్వితీయ స్థానం మౌనిక ఆర్ఎస్ఐ (ఏ.ఆర్),తృతీయ స్థానం ఆర్.సునీత, ఏ.ఆర్.పి.సి (ఏ ఆర్ ),బి.మాధవి ఉమెన్ పోలీస్ కానిస్టేబుల్ (వైరా)

**డిస్కస్ త్రో పురుషులు**
ప్రథమ స్థానం స్కీమ్ మజీద్ పాష.పోలీస్ కానిస్టేబుల్ కల్లూరు. నాగరాజు పోలీస్ కానిస్టేబుల్ (ఏ ఆర్).తృతీయ స్థానం మహేష్ పోలీస్ కానిస్టేబుల్ (ఏ.ఆర్)

**800 మీటర్ల పురుషులు**
ప్రథమ స్థానం వినోద్ (ఏ.ఆర్) ద్వితీయ స్థానం గణేష్ (ఏ.ఆర్) తృతీయ స్థానం కేశవ్ (కూసుమంచి)

**100 మీటర్ల మహిళల పరుగు పందెం విజేతలు.**
ప్రథమ స్థానం ఎల్.భవాని,ద్వితీయ స్థానం ఉషారాణి ,తృతీయ స్థానం హరిత.

## పాడి గేదెలు మృత్యువాత



**బోనకల్, జనవరి 20 సూర్య (మేజర్ న్యూస్):**
స్థానిక బోనకల్ గ్రామానికి చెందిన మహిళా రైతు బానోతు వసంతకు చెందిన రెండు పాడి గేదెలు మృత్యువాత పడ్డాయి. పాడి రైతు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఉదయం గేదెలకు పాలు పితికిన పిదప కుడితి నీళ్లు తాగిన తర్వాత రంకెలు వేస్తూ 15 నిమిషాల లోపు కుప్పకూలి మృత్యువాత పడ్డాయి. పాడి గేదెల విలువ సుమారు రెండు లక్షల రూపాయలు ఉంటుందని అవే తమకు జీవనాధారం అని రైతు కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపించారు. అర్ధాంతరంగా జరిగిన ఈ సంఘటన పట్ల పాడి రైతుకు తగిన న్యాయం చేయాలని కోరుతూ కాంగ్రెస్ యువ నాయకుడు బీపీ నాయక్ మండల ప్రజావాణిలో అధికారులకు వినతి పత్రం అందించారు. ప్రభుత్వం ఆదుకొని సాయం చేయాలని కోరారు.

## ఆహార భద్రత కార్డుల సర్వేను పరిశీలించిన డీపీఓ



**బోనకల్, జనవరి 20 సూర్య (మేజర్ న్యూస్):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నాలుగు సంక్షేమ పథకాల అమలు కోసం ఏర్పాటు చేసిన ఆహార భద్రత కార్డుల సర్వేను జిల్లా పంచాయతీ అధికారి, మధిర నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఆశాలత సోమవారం మండల పరిధిలోని ముష్టికుంట్ల, చొప్పకట్లపాలెం గ్రామాల్లో పరిశీలించారు. ప్రజలకు సంక్షేమ పథకాలను గురించి అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయి అధికారులు సర్వే ప్రక్రియను పగడ్బందీగా నిర్వహించాలని, సోమవారం సాయంత్రం లోపు సర్వేలను పూర్తి చేయాలని అధికారులను ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమములో మండల ప్రత్యేక అధికారి కడారు విజయ భాస్కర రెడ్డి, ఎంపీడీవో ఆర్.రమాదేవి, ఎంపీఓ వి.వి.ఎస్. శాస్త్రి, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నాలుగు పథకాల అమలుకు గ్రామ సభలు

**– పెనుబల్లి మండలంలో 21, 22, 23 తేదీల్లో గ్రామసభలు**




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన నాలుగు పథకాలు అమలుపై సర్వే ముగియడంతో తదుపరి కార్యచరణ పై పెనుబల్లి మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన సమావేశం మండల ప్రత్యేక అధికారి డి శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ఆర్డిఓ కల్లూరు రాజేంద్రర్ హాజరయ్యారు. పెనుబల్లి మండలంలో 33 గ్రామ పంచాయతీలలో 21,22,23 తేదీలలో గ్రామ సభలను నిర్వహించి రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు నాలుగు పథకాలు అమలుకై 21,22,23, తేదీలలో గ్రామసభలు మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీ, కోఆర్డినేషన్ డిపార్ట్మెంట్ సమక్షంలో గ్రామసభలను పూర్తి చేసి నివేదికలను మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని అధికారులు ఆదేశించారు. మండల స్థాయి అధికారులు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు వ్యవసాయ శాఖ అధికారులు అంగన్వాడి ఐకెపి ఈజీఎస్ సిబ్బందులకు గ్రామసభల నిర్వహణ కార్యచరణ పై అవగాహన కల్పించారు. నాలుగు పథకాలు అమలుకై అర్హులైన ప్రతి ఒక్కరి పేరును నమోదు చేయాలని ఆర్డీవో రాజేందర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గంట ప్రతాప్, ఎంపీడీవో అన్నపూర్ణ, ఏవో ప్రసాద్ రాజు, ఎంపీఓ ఉపేంద్రయ్య, ఏపీవో విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో నేటి నుండి సంక్షేమ పథకాల గ్రామసభలు



**బోనకల్, జనవరి 20 సూర్య (మేజర్ న్యూస్):**
రాష్ట్ర ప్రభుత్వం నేటి నుండి నాలుగు సంక్షేమ పథకాల కోసం గ్రామ సభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్టు తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీఓ ఆర్ రమాదేవి లు సోమవారం తెలిపారు. నేడు (జనవరి 21) లక్ష్మీపురం, జానకీపురం చిన్నబీరవల్లి, గార్లపాడు రామాపురం, పెద్దబీరవల్లి, బ్రాహ్మణపల్లి, రాయన్నపేట, 22 న తూటికుంట్ల, ఆళ్ళపాడు, నారాయణపురం, సీతానగరం, కలకోట, మోటమర్రి, ముష్టికుంట్ల, 23న గోవిందాపురం ఏ, రాపల్లి, చొప్పకట్లపాలెం, రావినూతల, బోనకల్, చిరునోముల, గోవిందాపురం ఎల్ గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామసభలకు మండల అధికారులు హాజరవుతారని వారు తెలిపారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు భారంగా మారిన కోడిగుడ్డు

**-ఏఐటీయూసీ నిమ్మటూరి రామకృష్ణ.**




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
సోమవారం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా నిర్వహించి మండల విద్యాశాఖ ప్రధాన అధికారి నక్క రాజేశ్వరరావు కి వినతి పత్రం అందించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మధ్యానం భోజనం పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు పెరిగిన ధరలకు తో సతమతం అవుతున్నారని పెరిగిన నిత్యవసర సరుకులతో పాటు కూరగాయలతో పాటు కోడిగుడ్డు రేటు 8 రూపాయలు కావటం వలన మధ్యాహ్నం భోజనం కార్మికులపై పెనుబారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని లేనియెడల బహిరంగ మార్కెట్లో ఉన్నటువంటి రేట్లు కార్మికులకు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .
అలాగే కార్మికులు రాగిజావను తయారు చేసి ఇచ్చినందుకు సంవత్సరం కాలంగా ఎటువంటి గ్యాస్ బిల్లు చెల్లించలేదని తక్షణమే ప్రతి పిల్లవాడికి రెండు రూపాయలు చొప్పున మధ్యాహ్న భోజన కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు . 9 నెలలుగా రావాల్సిన 9 10 తరగతి కి రావాల్సిన మెను చార్జీలను కోడిగుడ్లు బిల్లులను తక్షణమే చెల్లించాలని పోయిన విద్యా సంవత్సరంలో అల్పాహారం పిల్లలను సంవత్సరకాలం అవుతుందని ఇప్పటివరకు చెల్లించలేదని వాటిని కూడా తక్షణమే చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని రామకృష్ణ డిమాండ్ చేశారు . మధ్యాహ్న భోజన కార్మికులకు కాంగ్రెస్ గవర్నమెంట్ ఇచ్చి రామీలో భాగంగా 10000 వేతనం అమలు చేయాలని కోరారు అలాగే కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రమాదమేమ 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సత్తుపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు తెల్లగారపు రామారావు కర్నాటి బసవయ్య మధ్యాహ్నం వర్కర్స్ యూనియన్ మండలం నాయకురాలు కుంట వెంకమ్మ పొదిలి సావిత్రి పూచి సీత సక్కుబాయి అనసూర్య భారతి కృష్ణ తులసి రత్నకుమారి సత్యవతి కృష్ణవేణి కనకదుర్గ రాజ్యలక్ష్మి సుశీల విజయలక్ష్మి శివకుమారి రత్నమాల తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా గౌడ సంఘం నూతన కమిటీ

**-అధ్యక్షులుగా వంగ చంద్రశేఖర్**
**-కార్యదర్శిగా వంగ సుభాష్**
**-అధికార ప్రతినిధిగా బజ్జూరి వంశీ నియామకం**





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

ఖమ్మం జిల్లా గౌడ సంఘం అధ్యక్షులుగా వంగా చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా వంగా సుభాష్ జిల్లా ప్రతినిధిగా బజ్జూరి వంశీగౌడ్ నియమితులయ్యారు. ఆదివారం ఖమ్మం లో జరిగిన గౌడ సంఘ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం కోశాధికారి వంగ రవిశంకర్ హాజరయ్యారు. జిల్లా గౌడ సంఘం అధ్యక్షులుగా వంగ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా వంగా సుభాష్, అధికార ప్రతినిధిగా బజ్జూరి వంశీ గౌడ్ లను నియమిస్తూ వంగ రవిశంకర్ గౌడ్ నియామక పత్రాలను అందజేశారు. వంగ ముత్యాల బంజర్ గ్రామానికి చెందిన వంగ చంద్రశేఖర్, వంగ సుభాష్, బజ్జూరి వంశి గౌడ్ లను పలువురు పెనుబల్లి మండల గౌడ సంఘ పెద్దలు, గౌడ సోదరులు బీసీ సంఘ నాయకులు, వివిధ పార్టీల నేతలు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులు వంగా సుబ్బయ్య, సీతారామయ్య ఆశీస్సులతో వారు నిర్దేశించిన మార్గాలలో నడిచి గౌడ సంఘ ఉన్నతికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. జిల్లాలో, మండలంలో గౌడ సోదరులను ఏకతాటిపై తీసుకొచ్చి గౌడ సోదరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో, జిల్లాలో గౌడ సోదరులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలంగాణ రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో గౌడ సోదరులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని గౌడ్ సంఘం పెద్దల సహాయ సహకారాలు సూచనలతో గౌడ సోదరుల హక్కులకోసం పోరాటాల కైనా సిద్ధమని వారు అన్నారు. ఈ పదవులు మా బాధ్యతను మరింతగా పెంచాయని మాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఐకమత్యంతో సామాజిక, ఆర్థిక, రాజకీయంగా గౌడ హక్కుల సాధన కోసం నిరంతరం శ్రమిస్తామని అన్నారు. రాష్ట్ర గౌడ సంఘం కోశాధికారి రవి శంకర్ గౌడ్ కి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వంగ సత్యనారాయణ, మిద్దె కిరణ్, వేముల విష్ణు వర్ధన్, వంగా ఉదయ్ కుమార్, వంగా నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు నివారణే లక్ష్యంగా.. రోడ్డు భద్రత వారోత్సవాలు

**- ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి , -సత్తుపల్లి ఎం వి ఐ జే. ఎన్. శ్రీనివాసరావు.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

ప్రమాదాలు నివారణే లక్ష్యంగా రోడ్డు భద్రత మాస ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జే. ఎన్. శ్రీనివాస రావు అన్నారు. రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహనలో భాగంగా జనవరి 1 నుంచి 31 వరకు రవాణా శాఖ ఆధ్వర్యంలో "జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు" జరుగుతున్నాయి. ఈ సందర్భం పరిష్కరించుకొని శనివారం ఆయన స్థానిక బైపాస్ రోడ్ లో గల శాంతినికేతన్ స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శ్రీనివాస రావు మాట్లాడుతూ .. ప్రతి ఒక్కరు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరగడానికి కారణాలను , పరిష్కార మార్గాలను వివరించారు. ద్విచక్ర వాహనం నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. 18 సంవత్సరాల నిండిన వారు మాత్రమే తగిన లైసెన్స్ పొంది వాహనాలు నడపాలని సూచించారు.రోడ్డుపై వచ్చే, పోయే వాహనాలను సరిగా గమనించకపోవడం,ఎక్కడ పడితే అక్కడ రోడ్డు దాటడం,పరిగెత్తుకుంటూ, సెల్ఫోన్లో మాట్లాడుతూ, పరధ్యాసలో ఉంటూ, పరిగెత్తుకుంటూ, డివైడర్లు ఎక్కి దూకుతూ, వాహనాలు రద్దీగా ఉన్నచోట రోడ్డు దాటడం వలన పాదచారులు ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్డుపై నడిచేవారు ఇటువంటి పొరపాట్లు చేయవద్దని సూచించారు. ఆగి ఉన్న భారీ వాహనాలు ముందు, వెనకనుంచి రోడ్డు దాటడం సమంజసం కాదన్నారు.డ్రైవింగ్ పట్ల అవగాహన లేకపోవడం, రోడ్లు , వాహనాలు కండిషన్ లో లేకపోవడం, మద్యం సేవించి, హెల్మెట్ లేకుండా, వేగంగా వాహనాలు నడపడం తదితర కారణాలచే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని వివరించారు. రోడ్డు భద్రత విషయంలో బాధ్యతగల పౌరునిగా ట్రాఫిక్ పోలీసులకు, మోటర్ వెహికల్ అధికారులకు సహకరిస్తానని, స్వీట్ బెల్ట్, హెల్మెట్ ధరించి వాహనాలు నడుపుతానని,జీబ్రా క్రాసింగ్ వద్ద రోడ్డు దాటుతానని, మితిమీరిన వేగంతో, అవగాహన రాహిత్యంతో, అతివేగంగా, జాగ్రత్తగా వాహనం నడపనని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సహాయ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ దినేష్ , శాంతినికేతన్ స్కూల్ యాజమాన్యం పాలకొల్లు శ్రీనివాసరావు, అనిల్, విష్ణు, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యుత్ ఆర్టిజన్ల జేఏసీ దీక్షలు ప్రారంభం

**- ప్రారంభించిన ఎస్ కే అన్వర్ , ఎం.ప్రసాద్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





విద్యుత్ సంస్థలలో అనేక ఏళ్ల తరబడి అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న కార్మికులను వారి అర్హతలను బట్టి కన్వర్షన్ చేయాలని రాష్ట్రవ్యాప్త జేఏసీ పిలుపులో భాగంగా ఈరోజు ఖమ్మం న్ పీడీసీఎల్.స్ .ఇ కార్యాలయం ఎదుట ఐదు రోజుల దీక్షలు ప్రారంభమయ్యాయి . ఈ దీక్షలలో , జేఏసీ చైర్మన్ గంటా శ్రీనివాసరావు , కన్వీనర్ కాముని ఉపేందర్ , నాయకులు అన్వర్ , కో కన్వీనర్ ఎల్వీ కృష్ణారావు , కో చైర్మన్ ధరావత్ గోపి , సహాయ కార్యదర్శి బాధావత్ చందర్ , ఫైనాన్షియల్ సెక్రెటరీ జక్కంపూడి నరేష్ , ఆర్గనైజేషన్ కార్యదర్శి ఎం. సంధ్యారాణి , బి.నాగేశ్వరరావు , ఈ.నరేష్ , ఎస్.కె రంజాన్ వలి , డి.రవికుమార్ , జి.నాగరాజు , అప్పిరెడ్డి , జానయ్య , ఆర్ రాజు తదితర కార్మికులు పాల్గొన్నారు . ఈ యొక్క దీక్ష శిబిరాన్ని రాష్ట్ర జేఏసీ బాధ్యులు ఖమ్మం జిల్లా ఇన్ఛార్జిపేట్ చెప్పమ్మా , ఎన్నమల్ల.నరేందర్ , పాల్గొన్నారు . వీరికి వివిధ విద్యుత్ సంఘాల నాయకులు , సీఐటీయూ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం ప్రసాద్ , 1535 నాయకులు బి వివిస్ మూర్తి , కంపెనీ కార్యదర్శి , ముడిక శ్రీనివాస్ , టీ ఆర్ వి కె ఎస్ జిల్లా అధ్యక్షులు.బి.ఉపేందర్ , 1104 వి.కిరీటా , చారి , నాయకులు తమ సంఘీభావనను మద్దతును తెలిపారు . ఐదు రోజులుగా జరిగే ఈ కార్యక్రమం యధా విధిగా కొనసాగుతుందని నిర్వాహకులు తెలియపరిచి నారు.

ప్రభుత్వము అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని , ఆర్టిజన్ల కన్వర్షన్ చేయడం వల్ల విద్యుత్ సంస్థలపై పెద్దగా భారం పడదని ఈ సందర్భంగా పేర్కొన్నారు . కావున యాజమాన్యము , ప్రభు త్వము కలగజేసుకొని వెంటనే ఈ కార్మికులకి న్యాయం చేయాలని జేఏసీ డిమాండ్ చేసింది . ఈ డిమాండ్ ని నెరవేరని పక్షములు రాబోయే రోజులలో కార్మికులు ప్రత్యక్ష ఆందోళనకు దిగవలసి వస్తుందని అన్నారు .

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**-వైరా ట్రైనీ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర**

**బోనకల్, జనవరి 20 సూర్య (మేజర్ న్యూస్):**



రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, రోడ్లపై వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు ఖచ్చితంగా పాటించాలని వైరా ట్రైనీ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్. రవిచంద్ర పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఖమ్మం బస్టాండ్ సెంటర్ వద్ద రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ ధరించడం, సీటు బెల్టు పెట్టుకోవడం తదితర భద్రతా నియమాలు పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవన్నారు. ప్రతి ఒక్క వాహనదారునికి తాను, తన కుటుంబం ఎంత ముఖ్యమో మన ఎదురుగా వస్తున్న వ్యక్తులు, వాహదారులు అంతే ముఖ్యమన్న విషయం పదే పదే గుర్తుంచుకోవాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో కానిస్టేబుల్ అశోక్ కుమార్, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్హత వున్నవారికి సంక్షేమ పథకాలు అందాలి.. పోట్ల శ్రీను

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



నేడు ప్రభుత్వం నిర్వహించే గ్రామ సభలో బీ అర్ ఎస్ పార్టీ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు విధిగా హాజరై అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేవిధంగా కృషి చేయాలని ఆపార్టీ జిల్లా నాయకులు పోట్ల.శ్రీను,మాజీ జెడ్పీటీసీ సభ్యులు పోట్ల.కవిత తెలిపారు.ఆరు గ్యారంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ వస్తున్నారని ప్రతి రైతుకు 2లక్షల రుణ మాఫీ చేస్తామన్నపాలకులు పూర్తి స్థాయిలో మాఫీ చేయకుండ చేశామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.2లక్షలకు పైన వున్న అప్పును చెల్లిస్తే వెంటనే రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి స్థాయినుండి మంత్రులు,ఏం ఎల్ ఏ లు స్థానిక నాయకులతో సహా ప్రకటనలు చేయడంతో ఆశతో ఉన్న రైతులు అప్పుచేసి మరి చెల్లించిన వారికి ఇంత వరకు సరైన సమాధానం చెప్పక మోకం సాటేస్తున్నారని ఎద్దేవ చేసారు.పాలన కొనసాగించి సంవత్సర%శీ% పూర్తి అయిన నేటికీ కొత్త పింక్షన్ మంజూరిచేయలేదని,సర్వే పేరుతో జాప్యం చేస్తూ గ్రామ సభలు ద్వారా రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు నాలుగు రకాల సంక్షేమ పథకాలు అమలు కోసం గ్రామ సభలు ద్వారా అర్హత ఉన్న లబ్దిదారుల ను%శీ%డి గుర్తించటంలో అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలనీ,ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వుండే విధంగా బీఆర్ఎస్ నాయకులు అప్రమత్తంగా వుండాలని అన్నారు.అర్హత వున్నవారు దరఖాస్తు చేసేవిధంగా కృషి చేయలని నాయకులకు,బీ అర్ ఎస్ కార్యకర్తలకు పోట్ల.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

# సిపిఐ ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**ఖమ్మంరూరల్, సూర్య మేజర్ న్యూస్**



ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డు లోని లెప్రసీ కాలనీకి చెందిన మరియమ్మకు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ. 30 వేల చెక్కును సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇంటి వద్దకు వెళ్లి సోమవారం అందజేశారు. వైద్య ఖర్చుల నిమిత్తం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఫారసు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ సహకారంతో మంజూరు అయింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు దండి రంగారావు , వెంపటి సురేందర్, వెంపటి రాము, బూరెల రాము, యువజన సంఘం సభ్యులు మిరియాల నరుణ్ తేజ్, అక్కినపల్లి దేవా చారి , రెబ్బగొండ్ల గోపి, పానమకుల కృపాకర్, దైద జేమ్స్, పేరాల శ్రీను, మల్లేష్, కాలనీ పెద్దలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలి ....

## –జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,–ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రజావాణి దరఖాస్తుల కు ప్రాధాన్యత నిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి, సంబంధిత అధికారులకు పరిష్కారానికి ఆదేశాలు ఇచ్చారు. ముదిగొండ మండలంలో క్రొత్తగా నియమించబడిన రేషన్ డీలర్లకు కార్డుల విభజన చేయగా, తమకు సంబంధించిన కార్డులకు సంబంధించి రేషన్ బియ్యం దూరం వెళ్ళితీసుకోవడం జరుగుతున్నట్లు, దీంతో ఇబ్బందిగా ఉందని, రేషన్ కార్డుల సమవిభజనకు కోరగా, ఖమ్మం ఆర్డీవో కు పరిష్కారానికి కలెక్టర్ ఆదేశించారు.చింతకాని మండలం, మత్కేపల్లి నామారం కు చెందిన చిలక సైదులు, తనకు గల సర్వే నెం. 371, 383, 386/ఇ, 387/ఇ2, 388/ఇ2, 293/ఏ, 297 లోని భూమికి విలువ ధ్రువీకరణ పత్రం ఇవ్వగలందులకు కోరగా, ఖమ్మం ఆర్డీవో కు తగుచర్యకు ఆదేశించారు.వేంసూరు మండలం వేంసూరు గ్రామం నుండి బింగి సత్యనారాయణ, తనకు సర్వే నెం. 103/1/10 లో గల భూమిని రెవెన్యూ అధికారులు పొరపాటున మరొకరి పేరున నమోదుచేసి, పాస్ పుస్తకం జారీచేసారని, విచారించి న్యాయం చేయాలని కోరగా, కల్లూరు ఆర్డీవో కు తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.స్థానిక ప్రకాష్ నగర్ నుండి ఓదెల వనిత, తాను దివ్యాంగురాలినని, తనకు రేషన్ కార్డ్, పెన్షన్ మంజూరుకు కోరగా, డిఆర్డీవో కి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. కల్లూరు మండలం ఎర్రబోయినపల్లె నుండి పొట్రూ భారతమ్మ, తన కుమారులు తన 3 ఎకరాల భూమి తీసుకొని, తనను చూడకుండా గెంటి వేశారని, తన పొలం, తనకు ఇప్పించమని కోరగా, కల్లూరు ఆర్డీవో కు విచారించి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.ఖమ్మం నుండి ఎస్కె. రహీమ్, తాను పేదవాడినని, తనకు భార్య, ఇద్దరు పిల్లలు, కిరాయి ఇంటిలో అద్దె కట్టలేని పరిస్థితి ఉందని, ఇందిరమ్మ ఇల్లు, ఇంటి స్థలం కానీ ఇప్పించాలని కోరగా, నగరపాలక సంస్థ కమీషనర్ కు పరిశీలనకై ఫార్వార్డ్ చేశారు.కొనిజర్ల మండలం గోపవరం గ్రామం నుండి మార్కాపుడి సుమలత, తాను బి.టెక్. చదువుకొని, నిరుద్యోగిగా ఇంటి వద్ద ఉన్నట్లు, అవుట్ సోర్సింగ్ లో ఉపాధికై కోరగా, జిల్లా ఉపాధి కల్పన అధికారిణి కి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఏన్కూరు మండలం గార్లఒడ్డు గ్రామం నుండి కొర్ర సీత, తనకు తల్లాడ మండలం గోపాల్ పేట లో గల సర్వే నెం. 241/ఈ/1 గల భూమిని ఆన్లైన్ లో ఎక్కించి, కొత్త పాస్ బుక్ మంజూరుకు కోరగా, అదనపు కలెక్టర్/ఆర్డీవో లకు తగుచర్యకై ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో అరుణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్లో పర్యటించిన కమిషనర్




**సూర్య ప్రతినిధి ఖమ్మం**
మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య శానిటేషన్ విజిట్ భాగంగా అసిస్టెంట్ కమిషనర్ షఫీ ఉల్లా తో కలిసి సోమవారం21,37 డివిజన్లో పర్యటించారు. 21వ డివిజన్లో పర్యటిస్తుండగా అక్కడ రోడ్లు కాలువలు శుభ్రంగా లేనందున రోడ్డుపైన చెత్తకుప్పలు కనబడుతుఉండటం వల్ల సంబంధిత జవాన్ బి . శ్రీనివాస్ నీ సస్పెండ్ చేయాలని అసిస్టెంట్ కమిషనర్ సానిటరీ సూపర్వైజర్ నీ ఆదేశించడం జరిగినది.శానిటేషన్ పై రివ్యూ చేసిన కమిషనర్. ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ సానిటరీ సూపర్వైజర్ సానిటరీ ఇన్స్పెక్టర్ లతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి ప్రతి ఒక్క సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రతిరోజు వారి వారి డివిజన్లో ఉదయం 5:30 నుండి 11 గంటల లోపు చెత్త చెదారం పాయింట్స్ శుభ్రపరిచేలా కార్యాచరణ చేసి ప్రతి డివిజన్లో కచ్చితంగా ఆ సమయంలోపు చెత్త పాయింట్స్ అన్నిటిని శుభ్రం చేయడం పూర్తయ్యేలా చూడాలని డోర్ టు డోర్ కలెక్షన్, కాలువలు సుభ్రపరిచేలా చర్యలు చేపట్టాలని, ప్రతి డివిజన్లో ఓపెన్ ప్లాట్స్ అన్ని శుభ్రం చేయటం కోసం డివిజన్ నుంచి ఇద్దరు వర్కర్లని మధ్యాహ్నం సమయంలో ఓపెన్ ప్లాట్స్ ని శుభ్రపరిచేందుకు నియమించుకొని ప్రతి డివిజన్లో ఎక్కడ ఓపెన్ ప్లాట్స్ ఉన్న రోజుకు ఒక ఓపెన్ ప్లాట్ శుభ్రపరిచేలా కార్యాచరణ చేసుకొని డివిజన్లో అన్ని ఓపెన్ ప్లాట్స్ శుభ్రం చేయాలని అలా శుభ్రం చేయని యెడల సంబంధిత సానిటరీ సూపర్వైజర్ జవాన్ పై కఠినమైన చర్యలు తీసుకుంటానని అన్నారు డివిజన్లో ట్రాక్టర్ డ్రైవర్ కానీ ఆటో డ్రైవర్లు కానీ రాని యెడల సంబంధిత సానిటరీ సూపర్వైజర్ కి ముందుగానే తెలియజేసి వారికి బదులుగా ఇంకొకరితో పని చేసేలా చూడాలని డివిజన్లో ట్రాక్టర్ గాని ఆటో గాని రిపేరు వస్తే తక్షణమే సానిటరీ సూపర్వైజర్ కమిషనర్ గారి దృష్టికి తీసుకురావాలని అన్నారు అట్టి సమస్యని త్వరగా పరిష్కరించి డివిజన్లో ఎటువంటి ఆటంకం లేకుండా ట్రాక్టర్ ఆటోలు పనిచేసేలా చూడాలని అన్నారు.

ప్రతిరోజు డివిజన్లో ఎంతమంది వర్కర్స్ వచ్చారు ఎంతమంది ఆబ్సెంట్ అయ్యారు అనేది రోజు అటెండెన్స్ ఆరోజు కమిషనర్ కి పంపాలని అంతే ఏ రోజు శుభ్రం చేసిన చెత్త పాయింట్స్ ని ఓపెన్ ప్లాట్స్ ని ప్రత్యేకంగా ఫోటోలు కమిషనర్ కి పంపాలని అన్నారు ప్రతి ఒక్క డివిజన్ లో ఏం పని చేస్తున్నారనే విషయాన్ని తమ దృష్టికి తీసుకురావాలని సానిటరీ సూపర్వైజర్ కి సానిటరీ ఇన్స్పెక్టర్ కి చెప్పారు శానిటేషన్ ప్లాన్ ఏర్పాటు చేసుకొని కచ్చితంగా దాని ప్రకారం డివిజన్లో పనిచేయాలని అన్నారు.

# ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన సదస్సు



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ హైదరాబాద్ వారి ఆదేశానుసారం సోమవారం పట్టణంలో సింగరేణి ఏరియా ,బస్ స్టాండ్ దగ్గర పనిచేస్తున్న వర్కర్లకు, లారీ డ్రైవరులకు, యువతకు మొబైల్ ఎల్ సీ డి వాహనం ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్, సుఖ వ్యాధులపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐసిటిసి కౌన్సిలర్ జి. కుబేరుడు డి. సురేష లాబ్ టెక్నీషియన్, జాగృతి స్వచ్ఛంద సేవా సంస్థ అవుట్రిచ్ వర్కర్ వీణ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం కమిషనరేట్లో పట్టుబడిన 216 కిలోల గంజాయి దహనం




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
వివిధ కేసుల్లో పట్టుబడిన గంజాయిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ నేతృత్వంలో సోమవారం శాస్త్రీయ పద్ధతిలో దహనం చేశారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్లోని వివిధ పోలీస్ స్టేషన్లలో పట్టుబడిన, సీజ్ చేసిన 216 కిలోల ఎండు గంజాయిని అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, టాస్క్ ఫోర్స్ ఏసీపీ రవి పర్యవేక్షణలో ఖమ్మం జిల్లా తల్లాడ మండలం గోపాల్పేట గ్రామంలో ఉన్న ఏడబ్ల్యూఎం కన్సల్టెన్సీ బైయో వెస్టెజ్ బర్నింగ్ ప్లాంట్ లో దహనం చేశారు.ఖమ్మం త్రీ టౌన్ , ఖమ్మం ఖానాపురం హావేలి,, వేంసూరు, వి.యం.బంజారా, వైరా , ఎర్రుపాలెం ,మధిర ,బోనకల్లు, కారేపల్లి, ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్లకు సంబంధించిన 18 కేసుల్లో గంజాయి అక్రమ రవాణా, అమ్మకాలు జరిపిన నేరస్థులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు అడిషనల్ డిసీపీ తెలిపారు. జిల్లా పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న గంజాయి సరకును కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాల గెజిట్ నోటిఫికేషన్ల ఆధారంగా పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు నిర్వీర్యం చేశామన్నారు. కార్యక్రమంలో సీసీఆర్బీ సిఐ స్వామి, తల్లాడ ఎస్సై కొండలరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్నెట్ సేవలకు 'భాగం సేవా ఫౌండేషన్' వితరణ



**బోనకల్, జనవరి 20 సూర్య (మేజర్ న్యూస్):**
స్థానిక మండల పరిషత్ కార్యాలయానికి ఇంటర్నెట్ సేవల నిమిత్తం భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాకేష్ సోమవారం రూ. 11,000 లను ఎంపీడీవో ఆర్ రమాదేవి, ఎంపీఓ వివిఎస్ శాస్త్రి లకు అందించారు. మండలంలోని గ్రామపంచాయతీ విభాగంలో నిధుల సమస్యతో ఇంటర్నెట్ సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్రమంలో సహకారం అందించిన భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులకు మండల అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కడారు విజయ భాస్కర్ రెడ్డి, తహాశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంఈఓ దామాల పుల్లయ్య, గిర్ధావర్ గుగులోతు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# చిందం దివ్య చిత్రపటానికి నివాళి..

## – పరామర్శించిన కురుమ సంఘం నాయకులు..



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**
ఖమ్మం పట్టణం లోని జూబ్లిపుర ప్రాంతానికి చెందిన కురుమ సంఘం నాయకులు చిందం సైదులు కుమార్తె దివ్య ఇటీవల మృతి చెందిన విషయం విదితమే.సోమవారం ఆమె దశ దిన కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమానికి ఖమ్మం జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు చిన్నం.మల్లేశం కురుమ ప్రధాన కార్యదర్శి పగడాల.మధు, గొరిగే.నాగులు తో పాటు పట్టణ అధ్యక్షులు దేవర.వెంకన్న, దయ్యాల.నాగేశ్వరావు,గౌరీ.శంకర్, మోటే. నరసింహారావు లు హాజరై దివ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.సంఘం సభ్యులలో ఎంతో కలివిడిగా వుండే పాప మనమధ్యలో లేకపోవడం బాధాకరమని,ఆమె తీపి జ్ఞాపకాలు మన మధ్యలో వుంటాయని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో కెమిడి.శ్రీను,జె.కృష్ణయ్య ,బిట్కూరి. నరేష్, అరిగే.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదవారికి ఇళ్లను నిర్మించి ఇవ్వాలి..

## -మాస్ లైన్ జిల్లా కార్యదర్శి అమర్లపూడి రాము...







దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) - గూడు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలతో పాటు ఇళ్లను నిర్మించి ప్రభుత్వం పేదలకు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము సోమవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల ఇల్లు లేని నిరుపేదలు మండల కేంద్రంలోని మల్లారం గ్రామం వద్ద నిరుపయోగంగా ఉన్నటువంటి రెండు పడకల ఇళ్లపై గుడారాలు వేసుకొని గత 15 రోజులుగా నివాసం ఉంటున్న పేదవారిని స్థానిక రెవిన్యూ అధికారులు పోలీసుల సహకారంతో గుడారాలను తొలగించి పేదవారికి గూడు లేకుండా చేసిన విషయం తెలిసిందే. దీనికి స్పందించిన స్థానిక సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని భారీ ర్యాలీ నిర్వహించి స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఉప తహసిల్దార్ వాణి కి ఇళ్ల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం జిల్లా మాస్ లైన్ నాయకులు అమర్లపూడి రాము మాట్లాడుతూ ఎన్నికలలో చేసిన వాగ్దానాలను వెంటనే అమలుపరిచి ఇందిరమ్మ ఇళ్ళను, మహాలక్ష్మీ పథకంలో ప్రతి మహిళకు రూ 2500 లను, రూ 12 వేలు జీవన భృతిని, మంజూరు చేసి పేదలకు ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ క్రమంలోనే ఆరు గ్యారెంటీ ల పై ప్రభుత్వం దృష్టి సారించి ప్రజలకు మేలు చేసే దిశలో ప్రభుత్వం ముందడుగు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్, మాస్ లైన్ మండల నాయకులు పందురి వీరబాబు, వగ్గెల ప్రసాద్,గంగాధర నాగమణి, జింజనూరి నాగరాజు, ముక్తేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మార్వో రాంప్రసాద్



ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్ ఖమ్మం రూరల్ మండలం ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో రాంప్రసాద్ అగ్రికల్చర్ ఆఫీసర్ నగేష్ సూర్య రిపోర్టర్ వీరకుమార్ కార్యాలయ స్టాఫ్ తో కలిసి సూర్య 2025 క్యాలెండర్ ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో రాంప్రసాద్ మాట్లాడుతూ పలు పత్రికల్లో వార్తలుతో పాటు సూర్య పత్రిక చాలా చక్కనైనా వార్తలు అందించడమే ఆ పత్రికను డైలీ చూస్తామని తెలిపారు. ఎప్పటి సమాచారాలు అప్పుడు వస్తున్నాయని, పత్రిక ప్రింటింగ్ కూడా చాలా చక్కగా వస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ ఏఈఓ వీఆర్ఏలు, విలేకరి వీరకుమార్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి లో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి.- సిపిఎం

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్). గత ఆరు సంవత్సరాలుగా సీఎస్పి గ్రామ పంచాయతీ పరిధిలోనీ రాజీవ్ నగర్ శివారు ప్రభుత్వ భూమి లో సున్నం రాజయ్య నగర్,దేవులపల్లి యాకయ్య నగర్ ల పేరు తో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేదలకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని సీపీఎం పార్టీ జిల్లా నాయకులు, పార్టీ మండల కార్యదర్శి అబ్దుల్ నబి, ఆలేటి కిరణ్ కుమార్ లు డిమాండ్ చేశారు. పేదలు గత ఆరు సంవత్సరాలుగా త్రాగు నీరు కరెంటు మౌలిక సదుపాయాలు లేకుండా జీవిస్తున్నా ప్రభుత్వం,పాలకులు పేదల పట్ల కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా గుడిసె వాసుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేని పక్షంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఏమీ జరిగిన ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని వారు తెలిపారు. సీపీఎం పార్టీ రాష్ట్ర నాయకత్వం ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలసి అనేక సార్లు రాష్ట్రం లో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న వారికి ఇంటి



పట్టాలు,ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు అని గుర్తు చేశారు. ఈ సభలో తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్ రావు, కొడెం బోస్, వజ్జ సురేష్, ఆర్పీ జనార్ధన్ రాజు, గడ్డం వెంకన్న,వీరభద్రం,సంతోష, కమల, హసీనా,సుజాత, విజయ, కౌసల్య,రాజు,అమ్మి, పద్మ, రేష్మా తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జి.యం కృష్ణయ్య

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్).



76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక 24 ఏరియాలోని రన్స్ అండ్ గోల్స్ స్టేడియంను సోమవారం ఏరియా జనరల్ మేనేజర్ విసం కృష్ణయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ పనులను త్వరితగతిన పూర్తి చేయాలనీ ఆ రోజు నిర్వహించే కార్యక్రమాలు జాతీయ జెండా ఆవిష్కరణ, సెక్యూరిటీ సిబ్బందిచే గౌరవ వందనం, ఉత్తమ ఉద్యోగులకు సన్మానం, సాంస్కృతిక కార్యకలాపాలకు వచ్చే ఇల్లందు ఏరియా ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు మరియు వివిధ స్కూల్ నుండి వచ్చే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులను కల్పించాలని సంభందించిన అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం బొల్లం వెంకటేశ్వర్లు, డీజీఎం (పర్సనల్)జి.వి.మోహన్ రావు, ఎస్ సి (సివిల్) వెంకటేశం,ఇతర అధికారులు అంజి రెడ్డి, పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాలతో కుంచించుకు పోతున్న ఖానాపురం చెరువుని రక్షించండి

## -అధికారులకు సిపిఎం వినతి



ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్ జనవరి 20 ఖమ్మం ఖానాపురం హవేలీ: ఖానాపురం చెరువు చుట్టూ ఉన్న ప్రాంతం, చెరువుకి వెళ్లడానికి ఇల్లెందు మెయిన్ రోడ్ నుంచి డొంక రోడ్డు చెరువు చుట్టూ ఉన్న డొంక రోడ్డు క్రమేపి ఆక్రమణలకు గురవుతున్నదని ఈ ఆక్రమణల వలన రాను రాను చెరువు కుంచించుకు పోతున్నదని అడిగే వారు లేక కబ్జాదారులు ఇష్టారీతిగా చెరువు స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని ఇదంతా గతంలో ఉన్న, ప్రస్తుత అధికార పార్టీ నాయకుల అండదండలతో అధికార బలంతో జరుగుతున్నదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ ఆరోపించారు, తక్షణమే అధికారులు స్పందించి ఖానాపురం చెరువును కబ్జాదారుల నుండి రక్షించి చెరువు చుట్టూ ఉన్న డొంక రోడ్డును ఫార్మేషన్ చేయాలని ఇల్లందు మెయిన్ రోడ్డు నుండి చెరువు కట్టకు వెళ్లే దారిని కూడా రోడ్డు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. సోమవారం ఖానాపురం హవేలీ సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో నాయకులు ఖానాపురం చెరువును, కబ్జాకు గురైన స్థలాలను పరిశీలించడం జరిగింది. ఈసందర్భంగా సిపిఎం హవేలి మండల కార్యదర్శి దొంగల తిరుపతిరావు మాట్లాడుతూ గతంలో ఈ చెరువు నుండి నీటిని వ్యవసాయ భూములకు వాడుకునే వారని క్రమేపి ఖమ్మం నగరం విస్తరణలో భాగంగా ఖానాపురం గ్రామం కూడా విస్తరించి చిన్నచిన్న కాలనీలు, ప్రాంతాలుగా విస్తరించి ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం వల్ల ఆ ప్రాంత ంలో ఉన్నటువంటి మురికి నీటితోపాటు పైన ఉన్న పాండురంగాపురం, జయనగర్ డ్రైనేజ్ వాటర్ అంతా చెరువులోకి వదలటం వల్ల చెరువులో నీరు కూడా కలుషితమై చేపలు పట్టుకునే బెస్త వారికి కూడా ఇబ్బందికరంగా తయారైందని అలాగే చెరువు అలుగు వద్ద రంధ్రం పడి నీరు వృధాగా కిందకు పోతుందని వృధాగా పోయే నీటిని ఆగేవిధంగా చర్యలు చేపట్టాలని ఈసమస్యలపై ఖమ్మం కమిషనర్ చొరవ తీసుకొని చెరువు నీరు కలుషితం కాకుండా చూడాలని కోరారు లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పిన్నింటి రమ్య, ఎస్ నవీన్ రెడ్డి, డివిజన్ కమిటీ సభ్యులు పోతురాజు వెంకటి, కత్తుల అమరావతి, గాలి వెంకటాద్రి, మండల నాయకులు జట్ల ఆనందరావు, నల్లమల సత్యనారాయణ, మాచర్ల గోపాల్, వేదగిరి మురహరి, గడిపల్లి వెంకటేశ్వరరావు, స్థానికులు రామాచారి, వాకధాని శ్రీహరి, బుడిగ శ్రీను, పిన్నింటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో ఉపాధ్యాయుని మృతి

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)- స్థానిక ప్రభుత్వ జూనియర్ బాయ్స్ స్కూల్ (జేబీఎస్) లో పనిచేస్తున్న రమేష్ అనే ఉపాధ్యాయుడు సోమవారం ఉదయం గుండెపోటుతో క్లాస్ గదిలోనే మృతి చెందారు. వివరాల్లోకి వెళితే రమేష్ ఖమ్మం నుండి ప్రతిరోజు జేబీఎస్ పాఠశాలకు వచ్చి విద్యా బోధన చేస్తూ ఉండేవాడు. యధావిధిగా సోమవారం ఉదయం ఖమ్మం నుండి బయలుదేరి సుమారు 8:30 గంటలకు ఇల్లందు చేరుకున్నారు.



చాతిలో కొంత నొప్పి రావడంతో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లగా అక్కడ ఇంజక్షన్ చేయడంతో కొంచం ఆరోగ్యం కుదురుగ ఉందని పాఠశాలకు వెళ్లిపోయారు. ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్స్ ఈసీజీ తీసుకోవాలని చెప్పగా ఆరోగ్యం బాగానే ఉందని తరువాత వస్తా అని నవ్వుకుంటూ వెళ్లిపోయారు. కొద్దిసేపటికి మరల ఛాతిలో నొప్పి రావడంతో అక్కడికక్కడే కూలిపోయినట్లు పాఠశాల వర్గాలు తెలిపాయి. అనంతరం అక్కడి నుండి వెంటనే హుటాహుటిన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే రమేష్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అనంతరం రమేష్ భౌతిక కాయాన్ని ఖమ్మం పట్టణానికి తీసుకువెళ్లారు. రమేష్ ఆకస్మిక మృతి పట్ల ఎంఈఓ టిఎన్ స్వామి, ఉపాధ్యాయ వర్గాలు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చాయి.

# ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలి.....

## -టిఎస్ యుటిఎఫ్ డిమాండ్, -పాఠశాలల్లో భోజన విరామ సమయాల్లో నిరసనలు...






చింతకాని సూర్య మేజర్ న్యూస్:- రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిసెంబర్ 21 సాయంత్రం బోధనాభ్యసన ప్రక్రియలో భాగంగా పాఠశాల ఆవరణలో 8వ తరగతి విద్యార్థులకు బోధన చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు కె రాములు కాలు పొరపాటున అయ్యప్పమాల వేసుకున్న విద్యార్థికి తగిలిందనే కారణంతో పాఠశాలతో ఏమాత్రం సంబంధం లేని వారు భక్తుల ముసుగులో అసాంఘిక శక్తులు సుమారు 50మంది ( కొందరు అయ్యప్ప మాల ధారులు, మరికొందరు ఇతరులు) చొరబడి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు పై దాడి చేసి అసభ్యకర పదజాలంతో దూషించడంతో పాటు విచక్షణ రహితంగా గాయపరచటాన్ని యుటిఎఫ్ చింతకాయని మండల కమిటీ ఖండిస్తుందని మండల కమిటీ బాధ్యులు అన్నారు. 8వ తరగతి చదువుతున్న విద్యార్థి కాళ్ళు మొక్కించి అవమానించారని ప్రధానోపా ధ్యాయుని విధులకు ఆటంకం కల్పించడమే కాకుండా పాఠశాల కార్యా లయంలో ఉన్న పర్నిచర్ ధ్వంసం చేశారని అదేరోజు ప్రధానో పాధ్యాయుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా, దాడి చేసినవారు బెదిరించి పిర్యాదు వాపసు తీసుకునేటట్లు చేశారని. ప్రధానోపాధ్యాయుడు రాములు తనకు జరిగిన అవమానాన్ని సహించలేక డిసెంబర్ 29న పహాడీషరీఫ్ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేశారని %ఖీ×=% నెం. 682/2024 నమోదు అయ్యింది. కానీ నెల రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు నిందితులను పోలీసులు అరెస్టు చేయలేదని అన్నారు.గతంలో నిజామాబాద్ జిల్లా కోటగిరి ఉన్నత పాఠశాలలో సైతం మతం ముసుగులో కొందరు అరాచకవాదులు మల్లికార్జున్ అనే ఉపాధ్యాయునిపై ఇదే విధంగా దాడి చేసి అవమానించారు. ఇటువంటి సంఘటనలు ఉపాధ్యాయుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నాయి. పాఠశాల్లో ప్రశాంత వాతావరణాన్ని భగ్నం చేస్తున్నాయి. కనుక పాఠశాలల్లో ఉపాధ్యాయులపై అరాచక శక్తుల దాడులను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేస్తున్నదనితుక్కుగూడ ఘటనకు నిరసనగా సోమవారం చింతకాని మండల అన్ని ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శనల్లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి పెద్ద సంఖ్యలో పాతర్లపాడు, నాగులవంచ, చిన్న మండవ ,వందనం, ప్రొద్దుటూరు, నరసింహాపురం, తిమ్మినేనిపాలెం, నామవరం, పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండల టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు, మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు, కోశాధికారి ఆడిటర్ మరియు కమిటీ సభ్యులు మరియు ఆయా పాఠశాల ల ఉపాధ్యాయులు అందరూ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## -టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు



ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్: ప్రధానోపాధ్యాయుడు కంబాలపల్లి రాములుపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు పై పాఠశాల ఆవరణంలో దాడి చేసి విధులకు ఆటంకం కలిగించిన అరాచక మొక్కలపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి అరెస్టు చేయాలని కోరుతూ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిమ్మారావుపేట, బురద రాఘవాపురం, ఏన్కూరు, ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల మూలపోచారం పాఠశాలల్లో మధ్యాహ్నం నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయ సంఘాల పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 21న సాయంత్రం పాఠశాల ఆవరణంలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు బోధన చేస్తున్న క్రమంలో ప్రధానోపాధ్యాయులు మోకాలు పొరపాటున అయ్యప్ప మాల వేసుకున్న విద్యార్థికి తగిలింది అనే కారణంతో అదే నెల 23న ఉదయం 11 గంటల సమయంలో పాఠశాలకు ఏమాత్రం సంబంధం లేని అరాచక శక్తులు సుమారు 50 మంది పాఠశాలలోనికి చొరబడి హెచ్ఎంపై దాడి చేసి అసభ్యకర పదజాలంతో దూషించడంతోపాటు విచక్షణరహితంగా కొట్టారని తెలిపారు. పాఠశాల విధులకు ఆటంకం కల్పించడం మే కాకుండా కార్యాలయంలోని ఫర్నిచర్ అంతా ధ్వంసం చేశారని పేర్కొన్నారు.పాఠశాల ఆవరణంలో దాడి చేసి విధులకు ఆటంకం కలిగించిన అరాచక ముక లపై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు. ఉపాధ్యాయులపై అరాచక శక్తులదాడులను అరికట్టడాన్ని రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బానోతు రాంచంద్,మూడ్ పుల్లయ్య ఉపాధ్యాయులు శ్రీదేవి, జె. పుల్లయ్య, ప్రధానోపాధ్యాయులు జి. నాగరాజు, బి.శోభన్, శంకర్రావు, రాఘవరావు, డి నరసింహారావు హీరాలాల్, రమేష్, వసంత, సోనా భాయి, స్వర్ణ కుమారి, కుమారస్వామి, శ్రీ వేణు, సాజిత బేగం,డి. శ్రీనివాసరావు, ఏ.భారతి, విజయ శ్రీ, టి.నరేష్ ఇస్మాయిల్, రాజు, భావ్ సింగ్, హెచ్.భాస్కర్, బి. నవ్య, సింగ్యా, రవి, శ్యామల, శ్రీరామ్, వెంకటరమణ, రమేష్, జె.నాగేశ్వరరావు,ఉషశ్రీ, సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభలను పారదర్శకంగా నిర్వహించాలి...

## మండల ప్రత్యేక అధికారి శ్రీలత....



కూసుమంచి సూర్యమేజర్ న్యూస్:- రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుండి అమలు చేయ తలపెట్టిన రేషన్ కార్డులు, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ బరోసా, ఇందిరమ్మ ఇళ్లు తదితర పథకాల లబ్ధి దారుల ఎంపిక కోసం మంగళ, బుధ,గురువారాలలో జరుగుతున్న గ్రామ సభలు పారదర్శకంగా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి శ్రీలత మండల అధికారుల సమావేశం లో దిశా నిర్దేశం చేసారు. తహసీల్దార్ కరుణశ్రీ అధ్యక్షతన జరిగిన మండల స్థాయి అధికారుల సమావేశం జరిగింది.. సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో జరిగిన సమావేశం లో ఎంపిడిఓ, వేణుగోపాల్ రెడ్డి ఎంపీ ఓ రామచంద్రరావు ఏపీ ఓ అప్పారావు,ఏఓ వాణి, ఎంపీ ఓ, రామచంద్రరావు పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ సభలను పారదర్శకంగా నిర్వహించాలి

## -:మండల ప్రత్యేకాధికారి కస్తాల సత్యనారాయణ



వైరాసూర్యమేజర్ న్యూస్:- రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుండి అమలు చేయ తలపెట్టిన రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ బరోసా, ఇం దిరమ్మ ఇళ్లు తదితర పథకాల లబ్ధి దారుల ఎంపిక కోసం మంగళ, బుధ,గురువారాలలో జరుగుతున్న గ్రామ సభలు పార దర్శకంగా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి కస్తాల సత్యనా రాయణ మండల అధికారుల సమావేశం లో దిశా నిర్దేశం చేసారు. తహసీల్దార్ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన మండల స్థాయి అధికారుల సమావేశం లో సత్యనారాయణ పాల్గొన్నారు. సోమవారం స్థానిక రైతు వేదిక కార్యాలయం లో జరిగిన సమావేశం లో ఎంపిడిఓ, సరస్వతి,ఏ డి అగ్రికల్చర్ కరుణ శ్రీ, వ్యవసాయాధికారి మంజుఖాన్, మండల విద్యాశాఖాధికారి కె వెంకటేశ్వర్లు, ఎంపీ ఓ జ్యోత్స్న దేవి,ప్ర త్యేకంగా పంచాయతీ కార్యదర్శులు,వివిధ గ్రామాల ప్రత్యేకాధికారులు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు,ఈ జి ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# టీచర్లపై అరాచక శక్తుల దాడులు అరికట్టాలి

## - హెచ్ఎం రాములపై దాడికి పాల్పడ్డ వారిని శిక్షించాలి:



కూసుమంచి సూర్యా మేజర్ న్యూస్... ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులపై అరాచక శక్తుల దాడులను అరికట్టాలని ఉపా ధ్యాయ సంఘాల పిలుపుమేరకు టీఎస్ యుటిఎఫ్ కూసుమంచి మండల శాఖ ఆధ్వర్యంలో మండలం లోని వివిధ పాఠశాలలోనల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు.మండల కమిటీ బాధ్యులు చిలకల.శ్రీనివాసరావు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుక్కుగూడ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రాములు పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖధికారి రాయల.వీరస్వామి సీనియర్ సభ్యులు రేల.విక్రమ్ రెడ్డి, జుబేద,సంధ్యా రాణి సుజాత ఇంకా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యకు చేయూత ఆదర్శం

## ౨-ప్రిన్సిపాల్ తుమ్మల విజయదుర్గ



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): ప్రతిభా వంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్య కు చేయూత అందిస్తున్న పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు ఆదర్శంగా తీసుకోవాలని దానవాయిగూడెం కళాశాల ప్రిన్సిపాల్ తుమ్మల విద్యార్థులను కోరారు.పి. వి. నరసిం హారావు వెటర్నరీ యూనివర్సిటీ విద్యార్థిని మిద్దెపాక హారిక కు పరిశసీ తారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక చేయూతను సోమవారం నాడు దానవాయిగూడెం సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో అందించిన కార్యక్రమానికి లక్ష్యం నిర్దేశించు కొని చదివి ప్రయోజకులు కావాలని కోరారు. పరిశసీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ ఛైర్మన్ పరిశపుల్లయ్య మాట్లాడుతూ,పేపర్ బాయ్ నుండి సువిశాల భారతదేశానికి రాష్ట్రపతిగా ఎన్నికైన దివంగత రాష్ట్రపతి ఎ. పి. జె. అబ్దులకలాంను ఆదర్శంగా తీసుకోవాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని విద్యార్థులు చదువు కొనసాగించాలని, తద్వారా సమాజానికి సేవచేయాలని కోరారు.వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం బండౌతాపురం గ్రామానికి చెందిన రాజు, సునీత దంపతుల ఆర్థిక స్థితి హారిక ఉన్నత విద్యకు ఆటంకం కాగూడదని ఆర్థిక చేయూతచేస్తున్నట్లు ట్రస్ట్ ఛైర్మన్ పుల్లయ్య తెలిపారు. పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ నుండి ఇరవైవేల రూపాయల చెక్కు, జ్ఞాపిక ను మిద్దెపాక హారికకు ప్రిన్సిపాల్ విజయదుర్గ, ట్రస్ట్ ఛైర్మన్ పుల్లయ్య కలసి అందించారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు షేక్ రేష్మాభాను, రంగారావు, ప్రవీణ, మేఘన, భాస్కరరావు, ఎల్లయ్య, సురేష్, పరమేష్, భాగ్యజ్యోతి, రమేష్,విద్యార్థిని తండ్రి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింప చేయాలి

**-ఉపాధి హామీతో సంబంధం లేకుండా పేదలందరికీ 12వేలు ఇవ్వాలి**

**-అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి**

**-అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలి**

**-వృద్దులు, వికలాంగులు, వితంతువులకు పెంచిన పెన్షన్లు ఇవ్వాలి**

**-సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం**

**-సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భారీ ధర్నా**





**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**

మున్సిపాలిటీల్లోని పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింప చేయాలని సిపిఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు అన్నింటినీ పేదలందరికీ అందించాలని డిమాండ్ చేస్తూ వైరా మున్సిపాలిటీ కార్యాలయం ముందు వందలమంది పేద ప్రజలతో కలిసి భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన 6 గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం మున్సిపాలిటీలోని పేదలకు వర్తింపజేయాలని, ఉపాధి హామీతో సంబంధం లేకుండా పేదలందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలని, మున్సిపాలిటీ వార్డుల వారీగా సభలు ఏర్పాటు చేసి అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని, వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పెంచిన పెన్షన్లు అమలు చేయాలని, మహిళలకు 2500 రూపాయల పథకం తోపాటు రాష్ట్ర ప్రభుత్వ హామీలన్నింటినీ వెం టనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఉపాధి హామీ పథకం అమలు చేయకపోవడంతో రెక్కల కష్టం మీద బతికే పేదలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో విలీన గ్రామాల మహిళలు ఉపాధి లేక ఇతర గ్రామాలకు రోజు వారిగా కూలి పనులకు వెళ్తున్నారని, పేద మహిళలను ప్రభుత్వం ఆదుకోకపోతే ఎలా అని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తించకపోతే వైరా మున్సిపాలిటీలో ఉన్న నాలుగు వేల పేద కుటుంబాలకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని, ఉపాధి హామీతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మున్సిపాలిటీలోని పేదలందరికీ వర్తింప చేయాలని కోరారు. లేనిపక్షంలో పేదలను సమీకరించి భారీ ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, మేరుగు సత్యనారాయణ, సుంకర సుధాకర్, మండల కార్యదర్శులు చింతనిప్పు చలపతిరావు, చెరుకుమల్లి కుటుంబరావు, మచ్చా మణి, తోట నాగేశ్వరరావు, తూము సుధాకర్, పారుపల్లి కృష్ణారావు, హరి వేంకటేశ్వరరావు, గుడిమెట్ల రజిత, కొంగర సుధాకర్, పైడిపల్లి సాంబశివరావు, సంక్రాంతి నర్సయ్య, గుడిమెట్ల మోహన్ రావు, గుమ్మ నరసింహారావు, షేక్ నాగుల్ పాషా, బాజోజు రమణ, మల్లేంపాటి రామారావు, వాసిరెడ్డి విద్యా సాగర్ రావు, బెజవాడ వీరభద్రం, సంక్రాంతి పురుషోత్తం, యనమద్ది రామకృష్ణ, చిత్తారు నాగరాజు, మల్లెంపాటి ప్రసాదరావు, పారుపల్లి శ్రీనాథ్ బాబు, కొత్త సీతారామయ్య,మాడపాటి మల్లికార్జున్, మాడపాటి వెంకటీ, అమరనేని కృష్ణ, కురుగుంట్ల శ్రీనివాసరావు, రుద్రాక్షుల నరసింహ చారి, వడ్లమూడి మధు, పాసంగులపాటి చలపతిరావు, చావా కళావతి, ఎస్.డి పాషా, దేవుళ్ళ కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

**ప్రజల సంక్షేమమే మా ధ్యేయం ... వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్**

ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం మున్సిపాలిటీ పరిధిలో అమలు చేయాలని సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయం ముందు జరిగిన ధర్నాను ఉద్దేశించి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రకటించి అమలు చేస్తుందని తెలిపారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసాతో అమలు చేస్తుందని, ఈ నేపద్యంలో భూమి లేని పేదలకు 12 వేల రూపాయలు అందించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం మున్సిపాలిటీ పరిధిలోని పేదలకు వర్తించే పరిస్థితి లేనందున ఈ పథకాన్ని కూడా మున్సిపాలిటీల్లో వర్తింప చేయాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని, అలాగే సోమవారం జరుగుతున్న వైరా మున్సిపాల్టీ కౌన్సిల్ సమావేశంలో తీర్మానం పెట్టిస్తానని హామీ ఇచ్చారు. లేనిపక్షంలో మున్సిపాలిటీ పరిధిలోని పేదలకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం వైపు నుంచి ప్రజలకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసేవిధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రజలకు హామీ ఇచ్చారు.

# మల్లయ్య సేవలు అమోఘం

**– మల్లయ్య వర్ధంతి సభలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూర**



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జనవరి 20 :**

మండల పరిధి తాళ్లూరు లో సిపిఎం పార్టీ నాయకులు మర్రి మల్లయ్య 13వ వర్ధంతి సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూర శేషగిరిరావు మాట్లాడుతూ మర్రి మల్లయ్య సీ పీ యం పార్టీ కి చేసిన సేవలు అభినందనీయం అని అన్నారు అనంతరం ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అందులో బాగంగా నివాళులు అర్పించిన వారిలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు తాతా భాస్కర్ రావు డివిజన్ నాయకులు మాదాల వెంకటేశ్వరరావు తన్నీరు కృష్ణార్జునరావు మండల నాయకులు ముదిగొండ అంజయ్య పోచవరం కోఆపరేటివ్ చైర్మన్ నర్వనేని పెద్ద అంజయ్య శాఖా కార్యదర్శులు రాజులపాటి రాజా రాములు సోంబత్తిని కృష్ణ నాయుడు చందర్రావు రేసు నాగేశ్వరరావు ఇటుకల హుస్సేను మరీదు వెంకటేశ్వర్లు మల్లయ్య కుమారులు ముగ్గురు మల్లయ్య తమ్ముడు కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి ప్రభుత్వం లక్ష్యం

**-మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. మండలం లోని ఆచార్లగూడెం గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం కు సోమవారం శంఖుస్థాఫన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..తెలంగాణ లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని రంగాలలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి అభివృద్ధి ని పరుగులు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు.బోనస్ తో రైతుల కు ఎంతో ప్రయోజనం జరిగిందని అన్నారు. నాలుగు పథకాలతో అన్ని వర్గాల వారిని అదుక ఎనేందుకు చర్యలు తీసుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు బచ్చల కూరి నాగరాజు,జెర్రిపోతుల అంజిని.యం.వెంకన్న, బచ్చలకూరి పెద్ద మైసయ్య, కొత్తపల్లి సుబ్బారావు, వెంకట్రామయ్య,రామయ్య చంద్రశేఖర్, భూ చక్రవర్తి సైదా సాయి నవీన్,లాల్ బాషా,నజీర్ భాష,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మారెడ్డి వెంకట నర్సయ్యకు ఘన నివాళులు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)**

ఖమ్మం నగరం, బ్యాంక్ కాలనీ వాస్తవ్యులు, బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, మాజీ ఎంపీ, నామ నాగేశ్వరరావు మేనమామ మారెడ్డి వెంకట నర్సయ్య ఇటీవల మరణించిన విషయం విధితమే కాగా ఆయన దశ దిన కర్మ సోమవారం నాడు ఖమ్మం లోని ఒక ప్రైవేట్ గార్డెన్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ పార్టీల నాయకులు తో పాటు వారి కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు. మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఆయన సతీమణి చిన్నమ్మ, వారి కుమారుడు భవ్యతేజ, నామ సోదరుడు నామ రామారావు వారి కుమారుడు సాయిరాం, సోదరులు సీతయ్య వారి కుమారుడు తరుణ్, కృష్ణయ్య, సోదరిమణులు ధనమ్మ వారి కుమారుడు శ్రీను,రవి మరో సోదరి తులసమ్మ వారి కుటుంబ సభ్యులుతో పాటు వెంకట నర్సయ్య ముగ్గురు కుమారులు... మారెడ్డి సీతారామయ్య, నాగేశ్వరరావులు వెంకట నర్సయ్య చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.

నివాళులు అర్పించిన వారిలో సినీ నటుడు తొట్టెంపూడి వేణు, ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు తాత మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు, కొండబాల కోటేశ్వరరావు, మాజీ శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, నల్లమల వేంకటేశ్వరరావు, మాజీ మహిళా కార్పొరేషన్ చైర్మన్ మద్దినేని బేబీ స్వర్ణకుమారి, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల్ శ్రీను, డిసిసిబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, బిఆర్ఎస్ జిల్లా నాయకులు బొమ్మెర రామూర్తి, తాళ్లూరి జీవన్ కుమార్, ఖమ్మం రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు గోపాల్, కార్పోరేటర్లు కర్నాటి కృష్ణ, దండా జ్యోతి రెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, కల్లూరు మాజీ జడ్పీటీసీ కట్టా అజయ్, ఎన్ రవి, మధిర బిఆర్ఎస్ నాయకులు మొండితోక జయకర్, కొఠారి రాఘవరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, బిక్కి కృష్ణప్రసాద్, రంగిశెట్టి కోటేశ్వరరావు, బిఆర్ఎస్ చింతకాని మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, చింతకాని మండల మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు, వంకాయలపాటి లచ్చయ్య, మంకెన రమేష్, బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, అశ్వారావుపేట మండలం నుండి కాసాని చంద్రమోహన్, మట్టూరి మోహన్, మాజీ ఎంపీపీ జల్లెపల్లి శ్రీరామ్ మూర్తి, చంద్రుగొండ



మండలం నుండి సూర వెంకటేశ్వరరావు, వంకాయలపాటి బాబురావు, భూపతి రమేష్, కళ్లెం వెంకటేశ్వర్లు, ముదిగొండ మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, మోరంపూడి ప్రసాద్ రావు, గోడ్డేటి మాధవరావు, తన్నీరు రవి, బత్తుల శ్రీను,చుంచు విజయ్, టిడిపి నాయకులు కొండబాల కరుణాకర్, పాలడుగు కృష్ణ ప్రసాద్, నాగార్జునపు శ్రీను, మల్లెం పాటి అప్పారావు, కర్నాటి అశ్వినీ, నలమల రంజిత్, రాజేశ్వరి, మోతుకూరి శ్రీను, సామినేని సతీష్, శేషగిరిరావు, వాకదాని కోటేశ్వరరావు, బిఆర్ఎస్ యువజన నాయకులు చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, షారుక్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# హలో మాదిగ.... చలో హైదరాబాద్

**-వెయ్యి గొంతులు - లక్ష డప్పుల కార్యక్రమాన్ని జయప్రదం చేయండి**

**-ఎమ్మార్పీఎస్ మండల నూతన అధ్యక్షుడుగా సంగెపు రామకృష్ణ**

**-ఎస్సీ వర్గీకరణ పై సుప్రీం కోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి**

**కల్లూరు జనవరి20(సూర్య న్యూస్) :**

ఎస్సీ వర్గీకరణ పై సుప్రీం కోర్టు ఫుల్ బెంచ్ ధర్మాసనం ఇచ్చిన తీర్పును తక్షణం అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ...మాదిగల దైవం మంద కృష్ణమాదిగ ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో తలపెట్టిన వెయ్యి గొంతులు - లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అత్యవసర సమావేశం కల్లూరు శాంతి నగర్ లో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల నూతన అడహక్ కమిటీ అధ్యక్షునిగా సంగెపు రామకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు ఇస్నేపల్లి అశోక్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ... ఎస్సిల్లో ఉన్న 59 కులాలకు సమన్యాయం జరగడం కోసం 30 ఏళ్ళుగా ఎమ్మార్పీఎస్ చేస్తున్న పోరాటం చివరి అంకానికి చేరుకుందని, ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఎవ్వరికీ వ్యతిరేకం కాదని, డా,, బి. అర్ అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం కల్పించిన హక్కులు 59 కులాలకు జనాభా ప్రాతిపదికన సమానంగ అందాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణను సమాజంలో అన్ని వర్గాల ప్రజాస్వామిక వాదులు, ప్రజా సంఘాలు, కవులు, కళాకారులు, మేదావులు సమర్థిస్తూ మద్దతు ఇస్తుంటే, కేవలం ఎస్సిలో ఉన్న ఒక సామాజిక వర్గం అడ్డు కోవడం, ఆ దిశగా మరో వ్యతిరేఖ ఉద్యమం చేపట్టడం హేయమైన చర్య అని తీవ్రంగా ఖండించారు. ఫిబ్రవరి 7న తెలంగాణ రాష్ట్ర రాజదాని లో మాదిగల అస్తిత్వాన్ని చాటే విధంగా, ప్రతి పల్లె నుంచి ఇంటికొక మాదిగ డప్పు ను చేతబట్టి హైదరాబాద్ చేరుకోవాలని, మంద కృష్ణ మాదిగ గారి నాయకత్వానికి బాసటగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఆదూరి కిరణ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు బొక్కా



వేంకటేశ్వరరావు, నల్లగట్ల కోటేశ్వర రావు, చాట్ల రంజిత్ , కోరకొప్పు ప్రసాద్, గొల్లమండల రాఘువులు, మాజీ ప్రజా ప్రతినిధులు కొండూరు కిరణ్ కుమార్ , కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి రమేష్, ఎం ఈ ఎఫ్ గుర్రాల సుదీర్ , ఖమ్మంపాటి నాగేశ్వరరావు, యంగల పెంటయ్య, యంగల వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు (అబ్బాయి), ఖమ్మంపాటి బాబురావు, బొల్లేపోగు జాన్సన్, ఖమ్మంపాటి శ్రీనివాసరావు, ఖమ్మంపాటి వీరస్వామి, గద్దల శ్రీరాములు,బోల్లేపోగు కృష్ణ,బుర్రి శ్రీనివాసరావు, కోలేటి శ్రీనివాసరావు,కంచపోగు కుటుంబరావు,రాయల సుందర్ రావు,బోల్లేపోగు పెద్ద రామకృష్ణ, కొత్తపల్లి ఏసు,వీరేంద్ర, ఖమ్మంపాటి అప్పలస్వామి,గద్దల వేంకటేశ్వర్లు, జొన్నలగడ్డ నవీన్, లక్ష్మణ్ శాంతి నగర్ కాలనీ పెద్దలు,యూత్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నికలు నామినేషన్

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

జనవరి 20 ఖమ్మం జిల్లా ఫోటో & వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ఎన్నికలు భాగంగా శేషగిరిరావు ప్యానెల్ గా సోమవారం ఖమ్మం బొమ్మన సెంటర్ నందు నామినేషన్ వేయడం జరిగింది .అధ్యక్షులుగా బండారు శేషగిరిరావు, ప్రధాన కార్యదర్శిగా మద్దెల నాగేశ్వరరావు,కోశాధికారిగా భూక్యా బాలాజీ నామినేషన్ పత్రాలను ఎన్నికల కమిటీకిఅందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శేషగిరిరావు ప్యానల్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ఫోటో & వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అభివృద్ధి పథంలోకి నడుపుటకు సంఘం కోసం ఫోటోగ్రాఫర్ విజన్ సంక్షేమం అభివృద్ధియే లక్ష్యంగా మా యొక్క ఫ్యానల్ని గెలిపించాలని సంఘ అభివృద్ధికి పాటు పడుతూ సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ సభ్యులందరికీ అందుబాటులో ఉంటామని ఈనెల తేదీ ఎన్నికలు 28-01-2025 సాయంత్రం5 గ.ల తర్వాత ఎన్నికల ఫలితాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు,





మండల పిఎస్టీలు, సీనియర్ ఫోటోగ్రాఫర్లు స్టుడియో మిక్సింగ్ యూనిట్ యజమానులు పాల్గొన్నారు.

# మీరు ఆశించిన అన్ని పనులు మీరు చేసినట్లుగా నే మీ వార్డుల్లో చేపిస్తా.:-

**-ఎమ్మెల్యే రాందాస్ నాయక్**





**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**

వైరాపురపాలక సంఘం సభ్యులుగా ఎన్నికైన మీకు ఎవరికీ తగ్గకుండా ,ఎవరితో మాట పడకుండా పనులు చేయించాలన్న తపన ఉన్న మీకు కొన్ని పనులు కాలేదని, అనుకున్నది కాలే దన్న ఆవేదన మిగిలిందని తెలుస్తుంది. అందరం అన్ని పనులు చేయలేము కానీ మీరు ఆశించిన పనులను మీ వార్డుల్లో మీ పదవీ కాలం ముగిసినా మీరు చేసినట్లుగా నే నేను చూపిస్తానని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హామీ ఇచ్చారు. సోమవారం మున్సిపాలిటీ చివరి సాధారణ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వార్డు సభ్యుల ఆవేదనను ఉటంకిస్తూ మాట్లాడారు. మొత్తం వైరా కు బాధ్యత వహిస్తున్న మీకు వైరా ప్రాజెక్ట్ ఒక ఆస్తి. దాని లోకి గోదావరి నీళ్లు వచ్చే ఏప్రిల్ ,మే నెల నుంచి వచ్చే అవకాశం ఉందని, స్వయంగా ముఖ్యమంత్రి చేత ఆ ప్రాజెక్ట్ ను మంత్రులందరి సహకారం తో సాధించుకున్నట్లు చెప్పారు. చెరువు బజారుకు వెళ్ళే రోడ్డు కాంట్రాక్టర్ ను మార్చమని త్వరలో రోడ్డు పనులు ప్రారంభించుకుంటామన్నారు. 100 పడకల ఆసుపత్రిని, సమీకృత గురుకుల పాఠశాల ను వైరా కు సాధించుకున్నామని ఇవన్నీ మీ పాలనలోనే సాధించుకున్నట్లు ఎమ్మెల్యే గుర్తు చేశారు. అందువలన ఎవరు అసంతృప్తి తో ఉండొద్దని కోరారు. అనంతరం పాలక వర్గ సభ్యులు కార్యాలయ సిబ్బంది ఎమ్మెల్యే ను ఘనంగా సత్కరించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ నాయకులను సభ్యులను పరస్పరం సన్మానించుకున్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక లొల్లి...!

**-గ్రామ సభలో పాల్గొన్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమేష్**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండలం లోని ఆచార్లగూడెంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ను లబ్దిదారులకు కేటాయి ంచేందుకు సోమవారం ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎల్.రమేష్ ఆధ్వర్యంలో గ్రామ సభ ను నిర్వహించారు.గ్రామంలో నిర్మించిన 18 ఇళ్ల కు లబ్దిదారుల ను ఎంపిక చేసేందుకు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. అధికారులు సిద్ధం చేసిన అర్హుల జాబితా ను ప్రకటించారు.వీటి పై అభ్యంతరాలను స్థానికులు వ్యక్తం చేశారు.ఇంకా గ్రామంలో అర్హత ఉన్న వారు చాలా మంది ఉన్నారని వారికి కూడ ఇవ్వాలని కోరారు.ఈ నేపధ్యంలో అధికారులతో వాగ్వివాదం కు దిగారు. కాగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చొరవ తీసుకుని వారితో ప్రత్యేకంగా చర్చించారు.వారి వివరాలను స్వయంగా నమోదు చేసుకున్నారు. వీరికి మిగిలిన స్థలాలను కేటాయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జె మాణిక్ రావు,మండల పంచాయతీ అధికారి శివ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్స్ రవి, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుడు పై దాడి సిగ్గుచేటు

**-ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలి**

**-ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



తుక్కుగూడ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు పై దాడి చేయటం సిగ్గుచేటు అని ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ప్రతినిధి యూటీఎఫ్ మండల కార్యదర్శి తొర్తి గురవయ్య పేర్కొన్నారు.మండలం లోని పలు ప్రభుత్వ పాఠశాలలో సోమవారం నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రంగారెడ్డి జిల్లా,తుక్కుగూడ పాఠశాల లో అయ్యప్ప మాలధారణ విద్యార్థికి మోకాలు తగిలిందని హెచ్ఎంయం రాములు పై దాడి చేశారని అన్నారు. అసభ్య పదజాలంతో దూషించి..... విచక్షణ రహితంగా దాడి చేయటం సరికాదని అన్నారు. అదే విధంగా పర్నీచర్ ను ధ్వంసం చేశారని ఆరోపించారు. ఇంత జరిగినా పోలీసులు కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారని అన్నారు.వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.నిజామాబాద్ జిల్లా కోటగిరి లో ఉపాధ్యాయుడు పై దాడి చేశారని అన్నారు. ఉపాధ్యాయులు ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారని వారికి రక్షణ కల్పించాలని కోరారు.ఉపాధ్యాయులపై అరాచక శక్తుల దాడిని అరికట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మందారపు శ్రీనివాసరావు,రామారావు, గోవిందరావు, సత్యనారాయణ, శ్రీనివాసరావు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం జిల్లా కార్యదర్శిగా సత్యనారాయణ

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ గౌడ సంఘం జిల్లా కార్యదర్శి గా నేలకొండపల్లి కి చెందిన జెర్రిపోతుల సత్యనారాయణ ను నియమించారు.ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు కత్తి నెహ్రూ సోమవారం నియామక పత్రం అందించారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ...గౌడ సంఘం అభివృద్ధి కి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.తన పై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలం లోని పలువురు సత్యనారాయణ నియామకం పట్ల హర్షం ప్రకటించారు.ఘనంగా సన్మానించారు.

# దరఖాస్తు దారులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలి : సిపిఐ

**సిపిఐ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంఎదుట ధర్నా**

**ప్రభుత్వ పథకాల్లో రాజకీయ జోక్యం తగదు**

**అర్హుల ఎంపిక జరగకుంటే గ్రామ సభలను అడ్డుకుంటాం**

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్**




**జులూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలో ఈనెల 21, 22,23 తేదీల్లో నిర్వహించే గ్రామసభల్లో నిజమైన అర్హుల ఎంపిక జరగకుంటే గ్రామ సభలను అడ్డుకుంటామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ హెచ్చరించారు. సోమవారం తాహాశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,నూతన రేషన్ కార్డుల జారీ,ఇందిరమ్మ ఇండ్ల పథకాల్లో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీల సమక్షంలో ఆయా గ్రామ పంచాయతీలలో గ్రామసభలు ద్వారా అర్హుల జాబితా ఎంపిక చేయనున్నట్లు ఇప్పటికే అధికారులు తెలిపారన్నారు.ప్రభుత్వ పథకాలు నిజమైన అర్హులకే దక్కాలని,ప్రత్యేక అధికారులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కృషి చేయాలని కోరారు. గ్రామ సభల్లో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఇందిరమ్మ కమిటీలు పనిచేయాలని, గ్రామ కాంగ్రెస్ కమిటీల్లా వ్యవహరించకూడదని హితవు పలికారు.అధికార యంత్రాంగం నిజమైన నిరుపేదలను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని, లేనిపక్షంలో గ్రామ సభలను అడ్డుకుంటామని నరేంద్ర కుమార్ హెచ్చరించారు. అనంతరం స్థానిక తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాగుల్ మీరా, సిపిఐ నాయకులు యల్లంకి మధు,షేక్ చాంద్ పాషా, గుడిమెట్ల సీతయ్య, యాస రోశయ్య, సోబ్బెన సూర్యం, చెరుకుమల్లి రాజేశ్వరరావు, చిమట ముత్తయ్య, పొన్నెకంటి వెంకటేశ్వర్లు, వల్లమల్ల సామేలు, హలవత్ బద్రు, బడుగు వీరస్వామి, పాలెపు ప్రభాకర్, పత్తిపాటి మహేష్, కొండా హనుమంతరావు, చెరుకుమల్లి రామకృష్ణ, యల్లంకి శ్రీను, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రామవరంలో ఫ్లెక్సీల ఏరివేత



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్) –** మున్సిపాలిటీ పరిధిలోని రామవరం, పలు ప్రాంతాల్లో పలు కూడళ్లలో ప్రమాద భరితంగా ఉన్నటువంటి ఫ్లెక్సీలను సోమవారం మునిసిపల్ సిబ్బంది తీసివేయడం జరిగింది.ఎన్నో రోజులుగా రామవరం పట్టణంలో పాలు ఫ్లెక్సీలు ప్రజలకు వాహనాదారులకు ఎంతో ఇబ్బందిగా ఉన్న, అభిమానులు, ఆశావాహులు బ్యానర్లు కడుతూ ప్రజలను ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రమాదాలకు గురై వికలాంగులుగా కూడా మారిన పరిస్థితి లేకపోలేదంటున్నారు. రామవరం పట్టణ ప్రజలు. దీనిపై జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేయగా, వెంటనే స్పందించి మున్సిపల్ సిబ్బందిని ఫ్లెక్సీల ఏరివేతకు పురమాయించారు. దీనితో పట్టణ ప్రజలు వాహన రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేవని ఊపిరి పీల్చుకుంటున్నారు. ఇంతటి కార్యాన్ని చేపట్టిన జిల్లా కలెక్టర్, మునిసిపల్ కమిషనర్కి వారి సిబ్బందికి రామవరం పట్టణ పరిసర ప్రాంత ప్రజ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు .

# ఉపాధ్యాయుని దాడికి నల్ల బ్యాడ్జీలతో నిరసన




**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రాములుపై జరిగిన దాడికి నిరసనగా రాష్ట్రంలో అన్ని ఉపాధ్యాయ సంఘాల పక్షాన సోమవారం జడ్పిహెచ్ఎస్ సులానగర్ పాఠశాలలో నిరసన కార్యక్రమాన్ని నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా పిఆర్టియు మండల అధ్యక్షులు జి మోతిలాల్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజంలో మార్గదర్శకులుగా ఉంటారని విద్యార్థులకు విద్యాభివృద్ధిలో కృషి చేస్తూ ఉంటారని, సమాజంలోని రుగ్మతలను నిర్మూలించుటలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని తెలిపారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షులు టీ రవీందర్, టేకులపల్లి మండల ప్రధాన కార్యదర్శి, బి రమేష్ బాబు, మండల ఉపాధ్యక్షులు ఎం రమణ,నాయకులు సిహెచ్ మురళీధర్ రావు ,వెంకట్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవదాసు, బాలు, స్వరూప, దీప, శ్రీ లక్ష్మీ, పాల్గొన్నారు.

# యల్లంకి కళ్యాణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్

**చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సామజిక కార్యక్రమాలు**

**పాఠశాలకు పరికరాలు వితరణ చేసిన చైర్మన్ రమేష్**





**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి యల్లంకి రమేష్ సతీమణి కళ్యాణి జ్ఞాపకార్థం యల్లంకి కళ్యాణి చారిటబుల్ ట్రస్ట్ ను నిర్వహిస్తున్నారు.చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలను చేపట్టారు.అందులో భాగంగా సోమవారం జెడ్పి యస్ పాఠశాల విద్యార్థులకు ఎస్సే రైటింగ్ క్విజ్ కాంపిటేషన్,డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు.క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేసారు.బాలికల విద్యను సులువుగా అభ్యసించేందుకు ఆల్ ఇన్ వన్ గైడ్స్ ను అందించారు.బాలికల వ్యక్తిగత ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని శానిటరీ ప్యాడ్స్ ను అందచేసారు.పాఠశాలకు అవసరమైన మౌలిక వసతుల ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మీనరసయ్య ను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు అడిగిన పరికరాలను వెంటనే సమకూర్చారు. యల్లంకి కళ్యాణి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ నాగమణి, శ్రీదేవి, శ్రీధర్, యల్లంకి సత్యనారాయణ చేతులు మీదుగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.అడిగిన వెంటనే పాఠశాలకు అవసరమైన పరికరాలను అందించిన కళ్యాణి చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులకు ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరసయ్య కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు, సురపనేని శాంతకుమారి, రామనాథన్, జివిఆర్ ప్రసాద్, జి వెంకటేశ్వర్, ఉమామహేశ్వరి, సునీత, లలిత, గురుమూర్తి, పటేల్ కృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న డిజిటల్ లైబ్రరీని సందర్శించిన ఎమ్మెల్యే కోరం



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** సుమారు రూ 1కోటి వ్యయంతో స్థానిక జెకె కాలనీలో నూతనంగా నిర్మించిన డిజిటల్ లైబ్రరీని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సోమవారం పరిశీలించారు. ఈనెల 22న మంత్రి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ఈ డిజిటల్ లైబ్రరీని ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ తెలిపింది. ఈ సందర్భంగా లైబ్రరీలో ఉన్న సౌకర్యాలను ఎమ్మెల్యే పరిశీలించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ రాము బోళ్ళ సూర్యం, మడుగు సాంబమూర్తి, ఉలింగ సతీష్ బండి ఆనంద్ మూతి కృష్ణ, తాటి భిక్షం, డి శివ, ఆఫ్రిద్,సప్పిడి ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# ఫిబ్రవరి 15వ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించాలి





**ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలి**

**సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ నాయక్**

**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15వ తేదీన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపాలని, సెలవు దినం ప్రకటించాలని సేవాలాల్ బంజారా సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ పేర్కొన్నారు. సోమవారం సేవాలాల్ బంజారా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ, గోరు బంజారా కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడెం బస్టాండ్ ఏరియాలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రసాద్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను నియోజకవర్గ కేంద్రంలోనే కాకుండా అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా నిర్వహించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో అధికంగా గిరిజన లంబాడీలు వారి జనాభా ఉందని, కాబట్టి ప్రభుత్వం ఫిబ్రవరి 15వ తేదీన సెలవు దినం ప్రకటించడం వలన గిరిజన ఉద్యోగులు సేవాలాల్ మహారాజ్ జయంతి పాలొనేందుకు వీలవుతుందన్నారు. అదేవిధంగా ప్రతి జిల్లా కేంద్రంలో సేవాలాల్ బంజారా భవన్ ఏర్పాటుకు స్థలం కేటాయించి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సేవాలాల్ మహారాజ్ జయంతిన సెలవు దినంగా ప్రకటించాలని లేనిపక్షంలో సీఎం కార్యాలయం ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సేవలాల్ బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు నునవత్ రాంబాబు నాయక్, రాష్ట్ర నాయకులు లావుడియా సత్యనారాయణ నాయక్, రాష్ట్ర కోశాధికారి తేజావత్ రవికుమార్ నాయక్, జిల్లా కార్యదర్శి బోడ మంగ్యా నాయక్, జిల్లా నాయకులు ధారావ త్ నాగరాజు నాయక్, గోర్ బంజారా జిల్లా అధ్యక్షుడు దుర్గా ప్రసాద్ నాయక్, చిట్టి రామవరం జేఏసీ నాయకులు పూర్ణచందర్ నాయక్, శ్రీను నాయక్, కుమార్ నాయక్, లకావత్ సత్యనారాయణ, ఎల్వి గూగుల్ శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# శతాధిక వృద్ధురాలు దుద్దుకూరి భద్రమ్మ(104)మృతి

**పార్థివదేహాన్ని సందర్శించిన పలువురు ప్రముఖులు**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని వెంగన్నపాలెం గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు దుద్దుకూరి భద్రమ్మ(104)కన్నుమూసారు. ఆమె పార్థివ దేహాన్ని పలు రాజకీయ పార్టీల నాయకులు,ప్రముఖులు సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించారు. దుద్దుకూరి భద్రమ్మ మనుమళ్లు దుద్దుకూరి నాగేశ్వరరావు, నరసింహారావు, మధుసూధన్ రావు లకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపి, భద్రమ్మ మరణం పట్ల సంతాపం వ్యక్తం చేసారు.

## స్పిరిచువల్ సొసైటీ ఆధ్వర్యంలో శాఖాహార ర్యాలీ




పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – స్పిరిచ్యువల్ సొసైటీ మూమెంట్ పాల్వంచ వారి 13 వ వార్షికోత్సవం పురస్కరించుకొని బొల్లెరిగూడెం సుధాదేవి పిరమిడ్ హనుమంతురావు,సరస్వతి సారథ్యం లో సోమవారం 24 గంటల మహా ధ్యానం నిర్వహించారు. 150 మంది ధ్యాన యోగులతో బొల్లోరిగూడెం నుండి హై స్కూల్ రోడ్డు, నటరాజ్ సెంటర్,అంబేత్కర్ సెంటర్,బస్ స్టాండ్ సెంటర్,కూరగాయల మార్కెట్, శాస్త్రిబొమ్మ మీదుగా భారీ శాఖాహార ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సుధాదేవి పిరమిడ్ బోల్లోరిగూడెం ధ్యాన గురువు సురంపల్లి హనుమంతురావు, సరస్వతీ అధ్యక్షత వహించారు.

## ప్రొఫెసర్ హరగోపాల్, గడ్డం లక్ష్మణ్‌ల అరెస్టు హేయమైన చర్య

### ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యూ)



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – మైలారం గుట్ట మైనింగ్ అక్రమ తవ్వకాలను నిలిపివేయాలంటూ వెళ్లిన ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ ఇతర నేతలను నాగర్ కర్నూల్ పోలీసులు కస్టడి లోకి తీసుకోవడం హేయమైన చర్య అని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు కె సింధు, ప్రధాన కార్యదర్శి జె. గణేష్ అన్నారు. ఈ అక్రమ నిర్బంధాన్ని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యూ) జిల్లా కార్యవర్గం ఖండిస్తూందన్నారు. అరెస్ట్ చేసిన వారిని భేషరత్ గా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పడితే ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరుగుతుందని చిలుక పలుకులు పలికి నేడు గద్దెనెక్కినాక రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను అణిచివేయటంలో గత ప్రభుత్వ వైఖరిని అవలంబిస్తుందన్నారు. పౌర హక్కుల సంఘాల నాయకులను, మేధావులను నిర్బంధించడం ప్రజాస్వామిక పాలన ఎలా అవుతుందని వారు ప్రశ్నించారు. తక్షమే మైలారంలో అక్రమ తవ్వకాలను నిలిపివేయాలని, అక్రమంగా అదుపులోకి తీసుకున్న ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ తదితర నేతలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేసారు.

## కార్మికుల వారసులకు కారుణ్య నియామక పత్రాల అందజేత




కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి కొత్తగూడెం ఏరియాలో పని చేస్తూ మెడికల్ ఇన్వాలిడేషన్ మరియు మరణించిన కార్మికుల అర్హత కలిగిన డిపెండెంట్లకు కారుణ్య నియామకాల కొరకు ధరఖాస్తు చేసుకున్న కార్మికుల పిల్లలకు కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలేం రాజు సోమవారం కారుణ్య నియామక పత్రాల అందజేసారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ సి అండ్ఎం డి ఆదేశాల మేరకు 2018 సంవత్సరము నుండి కారుణ్య నియామకాలను జరుగుతున్నవి ప్రస్తుతం ఈ నెలలో "08" మందికి కారుణ్య నియామకాల పత్రాలు అందజేసినట్లు తెలియజేశారు. వారికీ శుభాకాంక్షలు తెలిపారు. ఇచ్చిన ఈ అవకాశాన్ని శ్రద్ధగా క్రమశిక్షణతో నాగాలు లేకుండా పని చేసి సంస్థ అభివృద్దికి పాటుపడాలని రానున్న కాలంలో విద్యార్థులకు తగిన స్థాయిలో ఉద్యోగాలను పొందాలని ఆకాంక్షించారు. కారుణ్య నియామక ప్రక్రియ ప్రారంభం అయిన అప్పటి నుండి కొత్తగూడెం ఏరియాలో 622 మందికి కారుణ్య నియామక పత్రాలు అందచేశామని వారు కంపనిలో బదిలీ వర్కర్ లాగ నియమకాము అయ్యి కంపెనీ నిర్వహించిన అంతర్గత పరీక్షలలో అర్హత సాధించిన వారు ప్రమోషన్ పొంది వివిధ పోస్టులలో పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ వి.మల్లికార్జునరావు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎస్ఓటు జిఎం జి.వి కోటిరెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఎం. మురళి, యూనియన్ ప్రతినిధులు, ఇతర సిబ్బంది,ఉద్యోగ నియామక పత్రాలు అందుకొనుట కొరకు వచ్చిన అభ్యర్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీనియర్ మైనింగ్ సర్దార్‌లకు రీజియన్ వైజ్‌గా పోస్టింగ్ ఇవ్వాలి

### జి.ఎంకు మెమోరాండం అందజేసిన ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి సంస్థలో ఓవర్ మెన్ ప్రమోషన్ పాలసీలో ఉన్న సీనియర్ మైనింగ్ సర్దార్ లకు రీజియన్ వైజ్ గా పోస్టింగ్ ఇవ్వాలని ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్ కోరారు. ఈ క్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజుకు సోమవారం ఐఎన్టియుసి బృందం మెమోరాండం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ 2016 సం"ములో సింగరేణి నిర్వహించిన ఎక్స్టర్నల్ రిక్రూట్మెంట్ ద్వారా జె.ఎం.ఈ.టీ.లుగా చేరిన ఉద్యోగులు ఓవర్ మెన్ ప్రమోషన్ కొరకు ఎదురు చూస్తూ వివిధ ఏరియా లలో ఇప్పటికి సీనియర్ మైనింగ్ సర్దార్ గానే విధులు నిర్వహిస్తున్నారు. వీరు గత "9"సంవత్సరాల నుండి వారు పనిచేస్తున్న ఏరియాలలో స్థిరనివాసం ఏర్పర్చుకొని వృద్దులైన తల్లిదండ్రులతో కలిసి జీవిస్తున్నారు. 2025 జనవరి 1న వెబ్ కౌన్సెలింగ్ ద్వారా ఓవర్ మెన్ ప్రమోషన్ లు ఇవ్వడానికి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగినదని తెలిపారు. ఓవర్ మెన్ ప్రమోషన్స్ వెబ్ కౌన్సెలింగ్ ద్వారా కాకుండా సీనియారిటీ ప్రకారం రీజియన్‌ల వారీగా పోస్టింగ్ లు



ఇవ్వాలని ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం,డి రజాక్, ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే ఐఎన్టియుసి యూనియన్ ద్వారా కొత్తగూడెం ఏరియా జి.ఎం.ను కోరడం జరిగిందని, వారు సానుకూలంగా స్పందించి పై అధికారులకు తెలియపరుస్తానని హామీనిచ్చినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ నవీన్, మూడు వెంకటేష్, డి. సూర్య తేజ, వి.రాహుల్, సాయి ప్రసాద్, పృథ్వీరాజ్, ఏం.సతీష్, జుబేర్ భాష, శివ, వర్క్ షాప్ ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాషా, జి.ఎం ఆఫీస్ ఫిట్ కార్యదర్శి సిహెచ్. సాగర్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ లక్ష్మణ్ రాజు, నాయకులు డి శ్రీనివాస్, కృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులుగా ఐ కృష్ణ ఎం శ్రీనివాస్‌లు ఏకగ్రీవ ఎన్నిక

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో ఈనెల 18న కొత్తగూడెంక్లబ్ లో జరిగిన ఐఎఫ్ టియూ ఎ ఐక్యత మహాసభలో తెలంగాణ రాష్ట్ర ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులుగా ఐ.కృష్ణ (హైదరాబాద్ సెంటర్) ప్రధాన కార్యదర్శిగా ఎం. శ్రీనివాస్ (హైదరాబాద్ సెంటర్) లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ లు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఆర్. జనార్దన్. (యాదాద్రి భువనగిరి),బి. భూమయ్య. (నిజామాబాద్), జి. అనురాధ, అరుణ, (హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాలు), జడ.సీతారామయ్య. (భద్రాది కొత్తగూడెం), శివారపు. శ్రీధర్. (మహబూబాబాద్), రాష్ట్ర సహాయకార్యదర్శులుగా ఎండి. రాశుద్దిన్(భద్రాద్రి కొత్తగూడెం) ఏ. వెంకన్న (పెద్దపల్లి) సూర్యశివాజీ (నిజామాబాద్) వై. గీత. (వికారాబాద్) పి. శివ బాబు.( మేడ్చల్ జిల్లా) గంట. నాగయ్య





(సూర్యాపేట జిల్లా). రాష్ట్ర కోశాధికారిగా కొక్కు సారంగపాణి (భద్రాద్రి కొత్తగూడెం) లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి రాష్ట్ర కమిటి సభ్యులు గౌని నాగేశ్వర్ రావు(కొత్తగూడెం), తొడేటి నాగేశ్వర్ రావు(ఇల్లందు),డి. ప్రసాద్(టేకులపల్లి), లను ఎన్నుకోవడం జరిగింది.

## రుణమాఫీ అయిన రైతులు తిరిగి రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

### రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – 4 వ విడత రుణమాఫీ అయిన రైతులు దరఖాస్తు చేసుకొని, తిరిగి రుణాలు పొందాలని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పాల్వంచ సహకార సంఘం కార్యాలయంలో పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ సొసైటీ నుండి 4 వ విడత రుణమాఫీ క్రింద 99 మంది రైతులకు 35 లక్షల రుణమాఫీ అయిందనీ, తిరిగి వారు దరఖాస్తు చేసుకుంటే వారికి అదే పైకము రుణముగా ఇవ్వబడుతుందన్నారు. రైతులు సకాలంలో రుణాలు



రెన్యూవల్ చేసుకొని 7 శాతం వడ్డీని వినియోగించుకోవాలని అన్నారు. సొసైటీ ద్వారా ఎం ఆర్ పి ధరలకే ఎరువులు పంపిణీ చేస్తున్నామన్నారు. త్వరలోనే సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు నిలిపివేయనున్నామన్నారు. రైతులకు సొసైటీ ద్వారా చేస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామమోహనరావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, సామా జనార్దన్ రెడ్డి, జరబన సీతారాంబాబు, యర్రంశెట్టి మధుసూధనరావు, మైనేని వెంకటేశ్వరరావు, భూక్యా కిషన్, సొసైటీ సిఈఓ జి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల ర్యాలీ

### రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యతన్న ఎస్సై రవి

### ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచన





జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – మండల కేంద్రంలో సోమవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల ర్యాలీ ని జూలూరుపాడు పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించారు. జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ చేపట్టారు. పాఠశాల వద్ద నుంచి ప్రధాన రహదారి అంబేద్కర్ సెంటర్ వద్దకు చేరుకొని మానవహారం నిర్వహించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఐ బాదావత్ రవి మాట్లాడుతూ భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహమాన్ ఆదేశాలతో ప్రజలకు రోడ్డు ప్రమాదాలు, భద్రతపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు ప్రమాదాలపై పలు సూచనలు చేశారు. ప్రధాన రహదారి, క్రాస్ రోడ్డు, యూటర్న్ ల వద్ద వాహనదారులు అతి వేగంతో వాహనాలను నడపవద్దని, ట్రాఫిక్ నియమాలను అనుసరిస్తూ వాహనాలను నడపాలన్నారు. అతివేగం ప్రమాదకరమని, అది కుటుంబాల్లో విషాదాన్ని మిగులుస్తుందని తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, అతిక్రమిస్తే జరిమానా విధించబడుతుందని ఎస్సై రవి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై తోట కోటేశ్వరరావు,హెడ్ కానిస్టేబుల్ దయానంద్, జెడ్ పి యస్ ప్రధానోపాధ్యాయులు తప్పేట లక్ష్మీనరసయ్య, ఉపాధ్యాయులు గురుమూర్తి, ప్రతాపరెడ్డి, అటవీ శాఖ ఎఫ్ఎస్ఓలు మల్లయ్య, హనుమంతు, ఎప్పిటీ లు రహీమ్, వెంకటేశ్వర్లు, పోలీస్ కానిస్టేబుల్‌లు వెంకట్, కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ లో విద్యుత్ స్తంభింప చేస్తాం

**నరాటి ప్రసాద్ ప్రభుత్వం కి హెచ్చరిక**

**రాష్ట స్థాయి లో జరుగుతున్న 5 రోజుల రిలే నిరాహార దీక్ష లు**

**కేటీపిఎస్ గెట్ ఎదుట ప్రారంభించిన నరాటి ప్రసాద్, జేపిసి కన్వీనర్ వజీర్,**



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ రంగంలో జెనకో. ట్రాన్సకో, లో పనిచేస్తున్న 20 వేల మంది ఆర్టిజన్ కార్మికుల ను కనవర్షన్ చెయ్యాలని కోరుతూ రాష్ట్రములో ఈనెల 20 వ తేదీ నుండి 25 వరకు రిలే నిరాహార దిక్షలు నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా పాల్వంచ కేటీపీస్ గెట్ ఎదుట జేపీసీ ఆధ్వర్యంలో జరిగిన రిలే నిరాహారదిక్షల ను విద్యుత్ ఆర్టిజన్ కార్మిక సంఘ (ఏఐటీయూసీ )రాష్ట్ర అధ్యక్షులు నరాటి ప్రసాద్, జేపీసీ రాష్ట్ర కన్వీనర్ ఎండీ వజీర్ కార్మికులకు పూల దండ లు వేసి ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా వందలాది మంది కార్మికులు హాజరు అయిన సభ లో నరాటి ప్రసాద్, జేపీసీ రాష్ట్ర కన్వీనర్ ఎండీ వజీర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం లో సీఎం కెసిఆర్ విద్యుత్ రంగంలో పనిచేస్తున్న 20 వేల మంది కార్మికుల ను కనవర్షన్ చేయకుండా ఆర్టిజన్ అని పేరు తో అన్యాయం చేశారన్నారు.ఆర్టిజన్ అని జిఓ వలన కార్మికుల ఉనికి ప్రశ్నర్ధకం లో ఉన్నదని జీవితం మొత్తం రెగ్యులర్ కాకుండా వెట్టి చాకిరి చేస్తూ సమిధులు కావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. చట్ట ప్రకారం 5ఏళ్ళు పూర్తి సర్వీస్ చేసిన కార్మికుల ను ఇంక్రిమెంట్, గ్రేడ్ ప్రమోషన్, ఇవ్వాలని కానీ 10 ఏళ్ళు దాటినా పదోన్నతి లేదు అని కార్మికుల చే వెట్టి చాకిరీ, శ్రమ దోపిడీ ని ప్రభుత్వం చట్ట బద్ధం చేశారన్నారు. తక్షణం అందరికి కనవర్షన్ చెయ్యాలి అని కెసిఆర్ చేసిన మోసం నుండి కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కనవర్షన్ చేయాలి అని లేని చో తెలంగాణ మొత్తం విద్యుత్ సరఫరా స్తంభింప చేస్తాం అని ప్రభుత్వం ను హెచ్చరించారు.

# ఆర్.జె.ఎస్.ఎస్ అధ్యక్షుడిగా యెర్రా సర్వేష్ నియామకం



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) –** రాజేందర్ సేవా సంస్థ అధ్యక్షుడిగా యెర్రా సర్వేష్ ను నియమిస్తూ సంస్థ వ్యవస్థాపకులు యెర్రా కామేష్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. గత 21 సంవత్సరాలుగా రాజేందర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో పలు క్రీడా పోటీలు,రక్తదానం, డాన్స్ పోటీలు, మహిళలకు ముగ్గుల పోటీలేకాకుండా కరోనాలాంటి విపత్కర పరిస్థితులలో ప్రజలకు నిత్యావసరాల పంపిణీ వంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.దివంగత రాజేందర్ చిన్న తమ్ముడైన సర్వేష్ కు ఈ భాధ్యతలను అప్పగించడం జరిగిందని, గతంలో మాదిరిగానే భవిష్యత్తులో కూడా ఈ సేవా సంస్థ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఆర్.జె.ఎస్.ఎస్ అధ్యక్షుడిగా నియమితుడైన సర్వేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ రంగ సంస్థలు స్వచ్ఛంద సేవా సంస్థలకు సహకరించాలని కోరారు.తనపై నమ్మకంతో ఆర్.జె.ఎస్.ఎస్ అధ్యక్షుడిగా నియమించిన వ్యవస్థాపక అధ్యక్షులు యెర్రా కామేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# సింగరేణి విద్యా సంస్థల్లో ఎన్‌సిసి, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి సంస్థ ఎన్ బలరామ్ సీఎండీ ఆదేశాల మేరకు అన్ని సింగరేణి విద్యాసంస్థల్లో ఎన్‌సిసి, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. విద్యార్థులకు ఎన్ సి సి , స్కౌటింగ్ మరియు ఈ కార్యకలాపాల ప్రయోజనాల గురించి తెలియజేయాలని. ఎన్‌సిసి, స్కౌటింగ్ విద్యార్థులను క్రమశిక్షణతో, దేశభక్తితో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో దోహదపడుతుంది. ఉన్నత చదువులు, ఉద్యోగాలు, ఆర్మీ ఉద్యోగాలు మొదలైన వాటిలో ప్రవేశాలు పొందేందుకు ఎన్‌సిసి, స్కౌటింగ్ సర్టిఫికెట్లు సహాయపడతాయి. ఎన్‌సిసి, స్కౌటింగ్ విద్యార్థుల మానసిక మరియు శారీరక దృఢత్వాన్ని మెరుగుపరచడంలో మరియు ఎటువంటి పరిస్థితులను ఎదుర్కోవడానికి వారిని సిద్ధంగా ఉంచడంలో సహాయపడతాయి. సింగరేణి విద్యాసంస్థలను విద్యార్థుల సమగ్ర వికాస కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు సీఎండీ ఎన్ బలరాం ప్రత్యేక ఆసక్తి కనబరుస్తున్నారు.

# అర్హులైన వారికే సంక్షేమ పథకాలు

**దళారులను నమ్మి మోసపోకండి**

**టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**



**సుజాతహనగర్,సూర్య (మేజర్ న్యూస్ )–** అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని లబ్ధిదారులెవరు కూడ మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రజాప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీల అమలుతో పాటు ఇంకొన్ని పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తుందని నాగా సీతారాములు హామీ ఇచ్చారు. ఇప్పటికే జరిగిన ఇందిరమ్మ కమిటీల సర్వే ఆధారంగా అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల కేటాయించడం జరుగుతుందని, ఈనెల 21 నుండి 24 వరకు జరిగే వార్డు సభలో ప్రజలు పాల్గొనాలని ఆయన కోరారు. ఈనెల 26 నుంచి రైతు భరోసా పంట పెట్టుబడి సాయం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను అమలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ తరుణంలో సంక్షేమ పథకాలు ఇప్పిస్తామంటూ ఎవరైనా దళారులు మిమ్మల్ని మభ్యపెట్టాలని చూస్తే వారి గురించి అధికారులకు, పోలీసులకు తెలియచేయాలన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఎలాంటి అవినీతి అక్రమాలు, వివక్ష లేకుండా అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు అందిస్తామని ఆయన అన్నారు.

# మార్చి నుంచి నైని బ్లాక్ నుంచి బొగ్గు ఉత్పత్తి చేస్తాం

**గత సంవత్సరం జూలై 24న జరిగిన చర్చలు ఫలించాయి**

**విద్యుత్ ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించేందుకు నైని బొగ్గు బ్లాక్ దగ్గరే 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టు నిర్మిస్తాం.**

**అవసరమైన స్థలాన్ని కేటాయించండి**

**ఒరిస్సా సీఎం మోహన్ చరణ్ మాంజితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)–** నైని బొగ్గు గనుల ద్వారా ఈ సంవత్సరం మార్చి నుంచి బొగ్గు ఉత్పత్తి చేస్తామని డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఒరిస్సా రాష్ట్రంలోని కోణార్క్ లో జరుగుతున్న మూడవ జాతీయ మైనింగ్ మంత్రుల సదస్సు సందర్భంగా ఒరిస్సా రాష్ట్ర సీఎం మోహన్ చరణ్ మాంజీ తో డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ సందర్భంగా ఓ లేఖను ఆయనకు అందజేశారు. ఒరిస్సా రాష్ట్రంలోని అంగూల్ జిల్లాలో నైని బొగ్గు గనిని స్థాపించేందుకు ఒడిస్సా సీఎం కార్యాలయం నుంచి అద్భుతమైన మద్దతు అందించినందుకు రాష్ట్ర ప్రభుత్వ పక్షాన ప్రగాఢ కృతజ్ఞత తెలియజేస్తున్నానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లేఖలో పేర్కొన్నారు. గత సంవత్సరం జూలై 24న మీతో జరిగిన సమావేశాన్ని ఎప్పటికీ మర్చిపోలేను, ఆ చర్చలు ఫలవంతం అయ్యాయని తెలిపారు. నైని క్యాప్టివ్ బ్లాక్ అయినందున బొగ్గు గని నుంచి ఉత్పత్తి చేసిన బొగ్గును తెలంగాణ రాష్ట్రంలోని మంచిర్యాల జిల్లా జైపూర్ లోని 800 మెగావాట్ల సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కు సరఫరా చేయాలి. జైపూర్ విద్యుత్ ప్లాంట్ నైనీ గని నుంచి దాదాపు 1000 కిలోమీటర్ల దూరంలో ఉంది, లాజిస్టిక్స్ లో చాలా ఇబ్బందులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సింగరేణి ఒడిశాలోని నైనా బొగ్గు గని సమీపంలో పిట్ హెడ్ ఓవర్ ప్లాంట్ గా 1600 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని భావిస్తోంది, దీని ద్వారా ఉత్పత్తి వ్యయం తగ్గడంతో పాటు, ఉత్పత్తి అయిన బొగ్గు లాభదాయకంగా ఉపయోగించే అవకాశం ఉంటుందని భావిస్తున్నామని ఒరిస్సా సీఎంకు అందించిన లేఖలో తెలిపారు. 20వ ఎలక్ట్రికల్ పవర్ సర్వే నివేదిక ప్రకారం రాబోయే మూడు దశాబ్దాల పాటు థర్మల్ విద్యుత్కు భారీ డిమాండ్ ఉంటుంది. 2024 న మే 1వ తేదీన ఎంఓసి కార్యదర్శి రాసిన లేక ద్వారా గనులకు దగ్గరగా కొత్త థర్మల్ విద్యుత్ ప్లాంట్లను స్థాపించాల్సిన అవసరం ఉంది. రవాణా ఖర్చును తగ్గించడం, నాణ్యమైన విద్యుత్ సరఫరా, పర్యావరణాన్ని పరిరక్షించడం వంటి అంశాల నేపథ్యంలో గని నుంచి విద్యుత్తు ఉత్పత్తి లాభదాయకంగా ఉంటుందని లేఖలో పేర్కొన్నారు. సింగరేణి అధికారుల బృందం, ఒడిస్సా అధికారుల బృందంతో జరిగిన చర్చల్లో భాగంగా జరపాడ/తుకుడ , హండప్ప/బని నాలిని సైట్లు రెండు రాష్ట్రాలకు చాలా ప్రయోజనకరమైనవి, ఇవి ఉపాధి అవకాశాలను సృష్టించడంతోపాటు సానుకూల మౌలిక సదుపాయాల అభివృద్ధిని అందిస్తాయని లేఖలో పేర్కొన్నారు. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని నైని బొగ్గు గని సమీపంలో సింగరేణి ఆధ్వర్యంలో 1600 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్టును స్థాపించడానికి తగిన భూమిని కేటాయించేందుకు, ఏర్పాట్లు చేసేందుకు సంబంధిత అధికారులను ఆదేశించాలని కోరుతున్నట్టు డిప్యూటీ సీఎం తన లేఖలో పేర్కొన్నారు.

## రాజీవ్ స్వగృహ ఇళ్లను కాపాడండి అర్హులైన పేదలకు ఇవ్వండి.. సిపిఐ



ఖమ్మం (సూర్య బ్యూరో):
రాజీవ్ స్వగృహను కావాలని నిర్లక్ష్యం చేస్తూ ప్రభుత్వ ఆస్తులను ధనాన్ని వృధ చేస్తున్నారని ఎంతో మంది పేదలకు తలదాచుకోవటం కోసం గత ys రాజశేఖర్రెడ్డి ప్రభుత్వం పేదల కలను సాకారం చేయటం కోసం కట్టబడి చేసిన రాజీవ్ స్వగృహను నిర్లక్ష్యంతో శిదిలావస్థకు చేరినప్పటికి కనీసం పాలకులు పట్టించుకోవటం లేదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం తీవ్రంగ విమర్శించారు. ఈ రోజు సిపిఐ ప్రతినిధి బృందం రాజీవ్స్వగృహ ఇళ్ళను సందర్శించింది ఈ సందర్భంగా సలాం మాట్లాడుతూ భవనలు కట్టి 20సంవత్సరాలు కావస్తున్న నిధులు విడుదల చేయకుండ గత ప్రభుత్వం అడ్డుకుందని పేదలకు ఇళ్ళ కూడ ఇవ్వలేదని సిపిఐ పార్టీ అనేక సార్లు అధికారులకు పాలకుల దృష్టికి తీసుకెల్లట%శ% జరిగిందని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చేసి రాజీవ్ గృహ కల్ప పనులను పూర్తి చేసి తక్షణమే పేదలకు ఇవ్వాలని వేల మంది కుటుంబలు తలదచుకొనే అవకాశం ఉంటుందని ఇప్పటికే ఇళ్ళ కోసం ఇళ్ళ స్థలాలు కోసం అనేక మంది దరఖాస్తు చేసుకున్నారని వీరిలో అర్హులను గుర్తించి పేదలకు ఇవ్వాలని లేకపోతే సిపిఐ పార్టీ రాజీవ్స్వగృహ ఇళ్ళను పేదలకు పంచుతామని హెచ్చరించారు. ఈ ప్రతినిధి బృందంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబాశివారెడ్డి మాట్లాడారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించింది కాబట్టి ఇప్పుడు ఉన్నది కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఆ రోజు ముఖ్యమంత్రి ys రాజశేఖర్రెడ్డి ఆశయాలను సాధించటం కోసం జిల్లా మంత్రులు కృషి చెయ్యలని ప్రభుత్వ ఆస్తులను కాపాడుతూ పేదలకు తలదచుకునే అవకాశం ఇవ్వాలని సాంబాశివారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబాశివారెడ్డి, త్రి టౌన్ ఏరియా కార్యదర్శి నూనెశేఖర్, జాలా నర్సింహారావ్, ఎండీ రెహమాన్,d శేఖర్నాయక్, sk చాన, మొహమ్మద్ రఫీ, ఎండీ అదిల్, ఎండీ అతిక్ తదితరులు పాల్గొన్నారు..

## కలెక్టర్ ఆదేశాల మేరకే ఆన్లైన్ ప్రక్రియ..

- తల్లాడ ఇంచార్జి తాసిల్దార్ వనజ..
- మీసేవ నిర్వాకుడు ఎటువంటి డబ్బులు తీసుకోలేదు..
- మాకు న్యాయం చేయాలి రైతులు...




తల్లాడ:సూర్యమేజర్ న్యూస్:-
పట్టాదారు పాస్ పుస్తకాలు ఇప్పిస్తానని డబ్బులు వసూళ్ల కు పాల్పడుతున్నాడని ఆరోపిస్తూ ఆదివారం తల్లాడ మండలంలోని పాత పినపాక గ్రామంలో నిరుపేద రైతుల వేలిముద్రలు, ఫోటోలు సేకరిస్తున్న మీసేవ ఆపరేటర్ నాగబాబును కొంతమంది రైతులు అడ్డగించి నిర్బంధించారు. సెలవు రోజు అధికారులు అనుమతి ఉందా అని ప్రశ్నించే తల్లాడ పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై ఇన్చార్జి తహసిల్దార్ వనజను వివరణ కోరగా..

**ఇంచార్జి తాసిల్దార్ వనిజ వివరణ..**

జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ఆదేశానుసారం మీసేవ నిర్వాహకుడు నాగబాబును మరియు వీఆర్వో రమేష్ ను పినపాక గ్రామానికి ధరణి అప్లికేషన్ ఆన్లైన్ చేయు కొరకు పంపించడం జరిగింది.35 మంది రైతులు ఉండగా 15 ఎకరాల8 కుంటలు భూమి ఆన్లైన్ చేయుటకు గ్రామానికి మీసేవ నిర్వాహకుడి నీ తాసిల్దార్ ఆదేశాల మేరకు మీ సేవ నిర్వాహకుడు నాగబాబు వెళ్లడం జరిగింది. గతంలో తాసిల్దార్ ఆఫీస్ నందు జనవరి 4వ తేదీన1 అప్లికేషన్ చేయగా ఆదివారం పినపాక గ్రామంలో మీసేవ నిర్వాహకుడు నాగబాబు 3 అప్లికేషన్ చేయడం జరిగింది. ధరణి అప్లికేషన్ సర్వర్ ప్రాబ్లం ఉండటం అప్లికేషన్ చేయలేకపోతున్నాం కాబట్టి జిల్లా కలెక్టర్ మీసేవ నిర్వాహకులను గ్రామాలకి పంపించి ధరణి అప్లికేషన్ చేయవలసిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కాబట్టి ఆదివారం వర్కింగ్ డే కాకపోయినా అప్లికేషన్ చేయడానికి మీ సేవ నిర్వాకుడు ఆ గ్రామానికి వెళ్లడం జరిగింది. గతంలో మీ సేవ నిర్వాహకులచే తల్లాడ మండలంలో అన్నారుగూడెం, కొడవటిమెట్ట గ్రామానికి వెళ్లి ధరణి అప్లికేషన్ ఆన్లైన్ చేయడం జరిగింది.ఆన్లైన్ అప్లికేషన్ కొరకు మీసేవ రైతు రైతు చెల్లించవలసిన నగదు 1170 రూపాయలు మాత్రమే.

**తేలపుట్ల రాంబాయి(పినపాక గ్రామం వాసి) రైతు వివరణ..**

35 మంది రైతులు 15 ఎకరాల ఎనిమిది కుంటల భూమి అప్లికేషన్ చేయడానికి మీసేవ నిర్వాహకుడు నాగబాబు వీఆర్వో రమేష్ మా గ్రామానికి వచ్చి ఓ ఇంటి వద్ద ఆన్లైన్ చేస్తున్నారు. మేము అక్కడికి వెళ్లి ఆన్లైన్ 3 రైతులకు మాత్రమే ఆన్లైన్ అవ్వడం జరిగింది మిగతా 31 మంది సర్వర్ రాక వెను తిరిగి ఇంటికి వెళ్లడం జరిగింది. మీసేవ నిర్వాకుడు ప్రతి రైతు వద్ద 1170/- రూపాయలు మాత్రమే ఆన్లైన్ అప్లికేషన్ కొరకు నగదు తీసుకోవడం జరిగింది.

**ఎక్కిరాల వెంకటేశ్వర్లు పినపాక గ్రామం వాసి రైతు వివరణ..**

మీసేవ నిర్వాకుడు నాగబాబు రైతు వద్ద 10వేలు నగదును తీసుకున్నాడు అనేది అవాస్తము, ఆన్లైన్ అప్లికేషన్ చేస్తే కేవలం 1170 రూపాయలు మాత్రమే అని వారు తెలిపారు.

మేము కూడా అలాగే నగదును తీసుకుని వెళ్లామని, 35 మంది లబ్దిదారులు ఉండగా వారిలో నలుగురు రైతులకు మాత్రమే ధరణి ఆన్లైన్ అప్లికేషన్ పూర్తయిందని మిగతా 31 మంది లబ్ధిదారులకు ఆన్లైన్ ప్రక్రియ చేయవలసిందిగా స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ను మరియు తాసిల్దార్ వనిజను మాకు న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాం..

## డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ను అభినందించిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ

ఖమ్మం (సూర్య బ్యూరో):
ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మరియు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ను అభినందించిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మరియు బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు తాతా మధుసూదన్ మరియు మాజీ శాసనసభ్యులు సండ్రా వెంకట వీరయ్య,మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నేతృత్వంలో జరిగిన కార్పొరేటర్ల సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్లో బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్గా శ్రీ కర్నాటి కృష్ణ మరియు డిప్యూటీ ఫ్లోర్ లీడర్గా శ్రీ ఎస్.కె. మక్బూల్ కు పార్టీ నియామకపు లేఖని అందచేశారు. కర్నాటి కృష్ణ మాట్లాడుతూ, "మున్సి పల్ కార్పొరేషన్ లో నాకు ఫ్లోర్ లీడర్గా బాధ్యతలు అబ్బ చెప్పిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు. ఈ బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తాను. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్లో ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తాను" అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ



శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, టౌన్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు గోపాల్, కల్లూరు మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, పట్టణ నాయకులు రుద్రగాని ఉపేందర్, మాటేటి నాగేశ్వరరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలి- కౌన్సిలర్లు

–వైరా ప్రెస్ క్లబ్ కు 110 గజాలస్థలం ఇవ్వాలని తీర్మానం







వైరా సూర్యమేజర్ న్యూస్:-
వైరా మున్సిపాలిటీ కార్యాలయంలో 25వ సాధారణ సమావేశం మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ అధ్యక్షతన సోమవారం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వైరా శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్ పాల్గొన్నారు మున్సిపాలిటీ పరిధి లోని వైరాలో షాదీ ఖానా ఇంట గ్రేటెడ్ కూరగాయల మార్కెట్ పూర్తిచేయాలని 13 వార్డులో డ్రైనేజీ వ్యవస్థ మిగిలి ఉందని వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతా రాములు సమావేశంలో తెలిపారు వార్డుల్లో సమస్యలపై సంబంధిత అధికారులు ఎమ్మెల్యే సమక్షంలో కౌన్సిలర్లు తమ అభిప్రాయాలు వెల్లడించారు వార్డులో డ్రైనేజీ లు పూర్తి కాలేదని ఐదో వార్డులో కూరగాయల మార్కెట్ రోడ్డు పూర్తి చేయాలని కౌన్సిలర్లు మాదు నేని సునీత వార్డు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు లగడపాటి లక్ష్మీరాజ్యం డాక్టర్ కోటయ్య వనమా విశ్వేశ్వరరావు కర్నాటి నందిని బత్తుల గీత కౌన్సిలర్లు అందరూ వారి వార్డు సమస్యలను ఎమ్మెల్యే వివరించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ వార్డులలో పూర్తికాని పనులన్నిటిని పూర్తి చేస్తానని ఎవరు ఆవేదన చెందవద్దని కౌన్సిలర్లకు సూచించారు వైరా మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించడమే నా ముఖ్య ధ్యేయమని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు త్వరలో పెండింగ్లో ఉన్న అన్ని పనులను పూర్తిచేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు అనంతరం వైరా ప్రెస్ క్లబ్ కు 110 గజాల స్థలాన్ని ఇవ్వాలని ముని స్పల్ సాధారణ సమావేశంలో తీర్మానం చేశారు ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్ వేణు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మల్లు నందిని పై తాతా మధు వ్యాఖ్యలు అర్ధరహితం



బోనకల్, జనవరి 20సూర్య (మేజర్ న్యూస్):
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని పై ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమని బోనకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరీదు శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఆయన సూర్య మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల మధ్య ఉండే నందినమ్మను రాజ్యాంగేతర శక్తిగా అనడం సరి కాదని, మహిళలను గౌరవించడం నేర్చుకోవాలని హితవు పలికారు. అమ్మ ఫౌండేషన్ చైర్మన్ గా మల్లు నందిని విక్రమార్క తమ ఫౌండేషన్ ద్వారా ఎందరో ప్రజలకి సహాయం చేస్తూ అండగా నిలుస్తున్నారన్నారు. తాత మధు మీరు ఇంకా అధికారంలో ఉన్నారనుకోని అదే దాహంతో మాట్లాడుతున్నారని మాట్లాడే విధానం నేర్చుకోవాలని అన్నారు. పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు గత ఎన్నికల్లో ఎటువంటి తీర్పు ఇచ్చారో గుర్తు చేసుకోవాలన్నారు. మహిళలను గౌరవించకుండా తమ ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ప్రజలే గుణపాఠం నేర్పుతారని హెచ్చరించారు. మల్లు నందిని పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని సూచించారు.

# వైరా మున్సిపాలిటీ సాధారణ సమావేశం

**-ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే రామ్ దాస్ నాయక్**

**-మీరు ఆశించిన అన్ని పనులు మీరు చేసినట్లుగా నే మీ వార్డుల్లో చేసి చేపిస్తా. ఎమ్మెల్యే రాందాస్ నాయక్**







**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**




వైరా పురపాలక సంఘం పాలక సభ్యులుగా ఎన్నికైన మీకు ఎవరికీ తగ్గకుండా ఎవరితో మాట పడకుండా పనులు చేయించాలన్న తపన ఉన్న మీకు కొన్ని పనులు కాలేదని అనుకున్నది కాలేదన్న ఆవేదన మిగిలిందని అందరం అన్ని పనులు చేయలేము కానీ మీరు ఆశించిన పనులను మీ వార్డుల్లో మీ పదవీ కాలం ముగిసినా మీరు చేసినట్లుగా నే నేను చేసి చూపిస్తానని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కౌన్సిలర్లకు హామీ ఇచ్చారు. సోమవారం మున్సిపాలిటీ చివరి సాధారణ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వార్డు సభ్యుల అభిప్రాయం తెలుసుకొని మాట్లాడారు. వైరా ప్రాజెక్ట్ గోదావరి నీళ్లు వచ్చే ఏప్రిల్ ,మే నెల నుంచి వచ్చే అవకాశం ఉందని, స్వయంగా ముఖ్యమంత్రి చేత ఆ ప్రాజెక్ట్ ను మంత్రులందరి సహకారం తో సాధించుకున్నట్లు చెప్పారు. చెరువు బజారుకు వెళ్ళే రోడ్డు కాంట్రాక్టర్ ను మార్చమని త్వరలోరోడ్డు పనులు ప్రారంభిస్తామని తెలిపారు 100 పడకల ఆసుపత్రినిసమీకృత గురుకుల పాఠశాల ను వైరా కు సాధించుకున్నామని ఇవన్నీ మీ పాలనలోనే సాధించుకున్నట్లు ఎమ్మెల్యే గుర్తు చేశారు అందువలన ఎవరూ అసంతృప్తి తో ఉండొద్దని కోరారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు కౌన్సిలర్లను కో ఆప్షన్ సభ్యులను కార్యాలయ సిబ్బందిని ఘనంగా సత్కరించారు అనంతరం పాలక మండల సభ్యులు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రాష్ట్ర మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బోర్ర రాజశేఖర్ ను టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు కౌన్సిలర్లు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వనమా విశ్వేశ్వరరావు డాక్టర్ కోటయ్య సురేష్ చల్లగండ్ల నాగేశ్వరరావు అప్పం సురేష్ వేణు మాదినేని సునీత నూకల అన్నపూర్ణ బత్తుల గీత దారెల్లి పవిత్ర కుమారి లగడపాటి లక్ష్మీరాజ్యం బానోతు లక్ష్మీబాయి మరికంటి డిడి కుమారి కన్నెగంటి సునీత కర్నాటి నందిని తదితరులు పాల్గొన్నారు.

# స్పెల్ బీ లో రాష్ట్రస్థాయికి ఎంపికైన రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థి

**-రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థిని అభినందించిన డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**




స్థానిక రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థి హైదరాబాద్‌లో జరిగిన రీజనల్ స్థాయి ఇంగ్లీష్ స్పెల్‌బీ కేటగిరి-3 ఫోటీలలో ఒ.ఆర్యన్ షణ్ముక శ్రీరామ్ తన సత్తా చాటి ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపిక య్యారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ, విద్యార్థులు దేశవిదేశాలలో ఉన్నతమైన ఉద్యోగాలు సాధించడానికి కమ్యూనికేషన్ స్కిల్స్ చాలా అవసరమని ముఖ్యంగా ఇంగ్లీష్ స్కిల్స్ తో అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారని తెలియజేశారు. రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులకు నాణ్యమైన విద్యను, నైపుణ్యాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఇంగ్లీష్ స్కిల్స్‌ను నిష్ణాతులైన ఉపాధ్యాయులచే అందిస్తున్నామని తెలియజేస్తూ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థి ఒ.ఆర్యన్ షణ్ముక శ్రీరామ్ ఇంగ్లీష్ స్పెల్-బీ కేటగిరి-3 ఫోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికవడం సంతోషాన్ని కలిగిస్తుందని ఆర్యన్‌ను అభినం దిస్తూ రాష్ట్రస్థాయిలో విజయాన్ని సాధించాలని ఆశీర్వదించి శుభాకాం క్షలు తెలియజేశారు. రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులు అన్ని రంగాలలో నైపుణ్యాలు సాధిం చడానికి మంచి ప్రణాళికలు అమలుప రుస్తున్నామని వివిధ పోటీలలో విద్యార్థులు విజయాలను సాధిస్తూ, సామర్థ్యాన్ని చాటుతున్నారని ఆవిష్కరణలకు ముఖద్వారంగా నిలుస్తు న్నారని తెలియజేశారు .స్పెల-బీ పోటీలకు విద్యార్థులను సిద్ధం చేసిన ఉపాధ్యాయులను అభినందించారు.

ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ ఒ.ఆర్యన్ షణ్ముక శ్రీరామ్ ఇంగ్లీష్ స్పెల్-బీ కేటగిరి-3 ఫోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికవడం పట్ల ఆనందం వ్యక్తపరుస్తూ ప్రతి విద్యా ర్థిలోని శక్తిసామర్థ్యాలను వెలికితీస్తూ వారి లక్ష్యాలు సాధించేలాగా తీర్చిదిద్దుతున్నామని తెలియజేస్తూ ఆర్యన్‌కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని అభినందనలు తెలియజేశారు.

## వైరా ఎమ్మెల్యేకు అయ్యప్ప ప్రసాదం అందజేత..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జనవరి20) మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌ను కలిసి అయ్యప్ప ప్రసాదంను అందజేశారు. ఎస్టీ సెల్ జిల్లా నాయకులు గుగులోత్ భీముడు 26 సార్లు అయ్యప్పమాల ధరించి శబరి యాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ప్రసాదంను ఎమ్మెల్యేకు అందజేశారు. బీముడునాయక్‌ను ఎమ్మెల్యే అభినందించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సొసైటీ డైరెక్టర్ బాణోత్ హీరాలాల్, నాయకులు గుగులోత్ బాబు, గుగులోత్ నాగవేణి, దూడ అర్జున్ రావు పాల్గొన్నారు.

## ఆశాల కార్యకర్తల పాదయాత్రకు మద్దతు ఇవ్వండి - సీఐటీయు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జనవరి 20)ఆశా వర్కర్ల సమస్యలపై 21వ తేదిన ఖమ్మంలో నిర్వహిస్తున్న పాదయాత్రకు తోటి వైద్య సిబ్బంది మద్దతు ఇవ్వాలని కోరుతూ సీఐటీయు ఆధ్వర్యంలో కారేపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ బీ.సురేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వైద్య సేవలందిస్తున్న ఆశాల జీవనం పట్ల ప్రభుత్వం ఆలోచించాలన్నారు. శ్రమకు తగిన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్ల సమస్యలపై ఖమ్మంలో 10 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహిస్తున్న దానిని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆశ వర్కర్ల యూనియన్ నాయకురాళ్లు ఎల్లెబోయిన రాధ, జంగ కళ్యాణి, సీహెచ్.పుష్పలత, ఆదెర్ల దేవకరుణ, ఎం.కుమారి పాల్గొన్నారు.

## మండలంలోని సాగు చేస్తున్న ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలి..

**-తాసిల్దార్ కార్యాలయం ప్రజావాణిలో సీపీఐ(ఎం)వినతి..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**




సింగరేణి (కారేపల్లి జనవరి 20)మండల పరిధిలోని గ్రా మాల్లో పంట సాగు చేస్తున్న ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో సోమవారం కారేపల్లి ప్రజావాణిలో వినతిపత్రం ఇచ్చారు. గిరిజనేతరులు, గిరిజనులు భూమి పట్టాబుక్, హక్కుపత్రాలు లేకుండానే వందలాది ఎకరాలలో పంటలు సాగు చేస్తున్నారని వారికి బ్యాంకు రుణాలు,ప్రభుత్వ పథకాలు అందటం లేదని వినతిలో తెలిపారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు,మండల కార్యదర్శి కే.నరేంద్రలు మాట్లాడుతూ భూమి ఉండి పాస్ బుక్‌లు, హక్కు పత్రాలు లేని రైతుల వివరాలు సర్వే చేసి వారికి రైతు భరోసా ఇవ్వటం న్యాయమన్నారు. పోడు సాగు చేస్తున్న పేదలకు హక్కు కల్పిస్తామని ప్రభుత్వం గిరిజన గిరిజనేతర పేదల పోడును సర్వే చేసిందన్నారు. దాని ఆధారంగా రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదలందరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపచేయాలని కోరారు. అర్హులైన వారందరికి రేషన్ కార్డులు, ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. గ్రామసభలలో రాజకీయ జోక్యం లేకుండా అర్హులను పారదర్శకంగా ఎంపిక జరిగేలా చర్యలు తీసుకోవాలి అధికారులను కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సీపీఐ(ఎం) నాయకులు తలారి దేవప్రకాశ్,ముండ్ల ఏకాంబరం, రేగళ్ల మంగయ్య తదితరలు పాల్గొన్నారు.

## సింగరేణిలో జాతీయ ఆరోగ్య మిషన్ కళాజాత కళాకారుల నృత్యం



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జనవరి20)మండల కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఖమ్మం జాతీయ ఆరోగ్య మిషన్ ఎన్.హెచ్.ఎం కళాజాత కార్యక్రమం కారేపల్లి గొల్ల బజార్ పురవీధులలో సతీష్ కళాబృందం వారిచే ఆరోగ్యాల పట్ల కళారూపాలు ద్వారా ఆటపాటలతో ఆరోగ్యలపై అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు హెచ్ఐవి పట్ల నిర్మూలన కొరకు పరిసరాల పరిశుభ్రత బాల్య వివాహాలపై అవగాహన టీవీ సుఖ వ్యాధులు బిపి షుగర్ వీటన్నిటికీ దగ్గరలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుంది కనుక దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి డాక్టర్ సలహాలను సూచనలు పాటించినట్లయితే ఆరోగ్యంగా ఉండవచ్చు భోజనం చేస్తున్న ప్రతిసారి సబ్బుతో శుభ్రంగా చేతులు కడుక్కోవాలని అలాగే వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సీజనల్ అంటూ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని దోమకాటులకు గురికాకుండా పడుకునే సమయాల్లో ప్రతి ఒక్కరు కూడా ఫుల్ చేతులతో ధరించాల్సినటువంటి షర్ట్స్ ధరించాలని ఆరోగ్య సూత్రాల పట్ల ఈ ఆటపాటలతో అవగాహన కల్పిస్తూ ప్రజల్ని అల్లరింపజేశారు .ఈ కార్యక్రమంలో సింగరేణి సూపర్వైజర్ సూర్యం ఏఎన్ఎం చందన ఏఎన్ఎం అనిత కుమారి కళ్యాణి దేవకరణ ఆదర్ల శంకర్ కళాకారులు పాతకోటి నరసింహారావు గుంటి గురవయ్య బొడ్డు నాగేశ్వరరావు కొమ్మురమా సుబ్బు తదితరులు పాల్గొన్నారు.